


జగన్ వీకెండ్ రాజకీయ నాయకుడు. మోసాలు, అబద్ధాలే ఆయన రాజకీయాలకు ఆధారం. రాష్ట్ర అభివృద్ధిపై ఆయనకు దృష్టి లేదు. ఐదేళ్ల పాలనలో దోపిడీ మాత్రమే జరిగింది. వైసీపీ అసమర్థ పాలనతో వ్యవస్థలు దెబ్బతిన్నాయి. చంద్రబాబు విజన్ వల్లే ఐటీ రంగంలో తెలుగు రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి.

**ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ**


గురువారం 30.04.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 సంచిక - 8 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00




# కార్యకర్తలే నా ధైర్యం

## టీడీపీ నూతన వారధి... లోకేష్ బాధ్యతల స్వీకారం

● మీ త్యాగాలతోనే నేను ఈ స్థాయికి వచ్చాను ● చిన్న వయసులో నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అవకాశం ఇచ్చారు ● తెలుగుజాతి కోసం అహర్నిశలు కృషిచేస్తా ● నాపై బాధ్యత మరింత పెరిగింది, కలిసికట్టుగా పనిచేద్దాం ● దేశ రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ ఒక ప్రభంజనం

● నాడు, నేడు, ఎప్పుడూ కార్యకర్తలకు అండగా నిలబడతా ● పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళదాం

● సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల బండిలా నడిపిస్తున్నాం ● మీ సినిమా విధ్వంసం, మా సినిమా అభివృద్ధి

● టీడీపీ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార ముగింపు సభలో నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్

2 లో

మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్) : నాయకులు, కార్యకర్తల త్యాగాలతోనే ఈ స్థాయికి వచ్చానని, చిన్న వయసులో నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అవకాశం ఇచ్చారని.. నాయకులు, కార్యకర్తలు, తెలుగుజాతి కోసం అహర్నిశలు కృషిచేస్తానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ, రాష్ట్ర నూతన కార్యవర్గ కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవం జరిగింది. టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార ముగింపు సభలో టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ మాట్లాడుతూ.. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. తెలుగుజాతిని ప్రపంచపటంలో పెట్టింది మన లెజెండ్ సీబీఎన్ గారు. దేశ రాజకీయాల్లో మన పార్టీ ఒక ప్రభంజనం. పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చారు మన నాయకుడు అన్న ఎన్టీఆర్. రాష్ట్ర రాజకీయాల్లో ఒక చరిత్ర. మనకి గల్లీ పాలిటిక్స్ తెలుసు.. ఢిల్లీ పాలిటిక్స్ తెలుసు. ఓడిపోయినప్పుడు వెనకడుగు వేయలేదు.. గెలిచినప్పుడు కాలర్ ఎగరేసుకుని తిరగలేదు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించిన పార్టీ తెలుగుదేశం పార్టీ.

**నాపై బాధ్యత మరింత పెరిగింది, కలిసికట్టుగా పనిచేద్దాం** : 44 ఏళ్ల గొప్ప చరిత్ర ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ. అలాంటి పార్టీకి నన్ను నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన మన జాతీయ అధ్యక్షులు చంద్రబాబుకి, పార్టీ నాయకులకు పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఇప్పుడు నాపై మరింత బాధ్యత పెరిగింది. యువగళం పాదయాత్రలో మిమ్మల్నందరినీ కలుసుకుంటూ, మీ సమస్యలు వింటూ, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేస్తూ వచ్చాం. ఈ పదవి అనౌన్స్ చేసినప్పుడు నేను చంద్రగిరి నియోజకవర్గంలో ఉన్నా. ఏం చేస్తే ఈ పదవికి న్యాయం జరుగుతుందనే విషయం ఇప్పుడిప్పుడే



### పదవి వచ్చిందనే అహంకారం వద్దు

- అందరినీ కలుపుకుని ముందుకుసాగాలి
- మిమ్మల్ని ఎలా గుర్తించామో మీరు కూడా అలాగే నాయకత్వాన్ని గుర్తించాలి
- పార్టీ నూతన కార్యవర్గ కమిటీ సభ్యులకు శిక్షణ తరగతుల్లో నారా లోకేష్ దిశానిర్దేశం

2 లో

## డ్వాక్రా మహిళల జీవనోపాధికి రూ. 207.03 కోట్ల కేంద్ర నిధులు విడుదల



- కేంద్ర ప్రభుత్వానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కృతజ్ఞతలు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** :స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా) మహిళల జీవనోపాధిని మెరుగుపరచడం, సెర్ప్ ద్వారా 'దీన్ దయాళ్ అంత్యోదయ యోజన – జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్' (ఎన్ఆర్ఎల్ఎం) పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం తన వాటాగా తొలి విడతలో ?207.03 కోట్లను మంజూరు చేయడంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ హర్షం వ్యక్తం చేశారు.

2026–27 ఆర్థిక సంవత్సరానికి గాను ఎన్ఆర్ఎల్ఎం కింద స్వయం సహాయక సంఘాలకు మొత్తం ?690 కోట్లు అందుబాటులోకి రానున్నాయని ఆయన తెలిపారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం తొలి విడతగా ?207.03 కోట్లను విడుదల చేయగా, రాష్ట్ర ప్రభుత్వం తన 40 శాతం మ్యాచింగ్ గ్రాంట్‌ను జోడించి నిధులను విడుదల చేయనుంది.

ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతకు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామీణ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం, వారిని స్వయం ఉపాధి దిశగా నడిపించడం, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ఈ నిధులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

ఈ నిధుల విడుదలకు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మాధవ్ వెల్లడించారు.

మంజూరైన ఈ నిధులు రాష్ట్రంలోని డ్వాక్రా మహిళల అభివృద్ధికి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కీలకంగా మారనున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## చేసిన అభివృద్ధి చెబుదాం...

- తెచ్చిన మార్పు చెబుదాం... పడిన కష్టం చెబుదాం
- ప్రతీ బూత్ పరిధిలో గతానికి మించి ఓట్లు రావాలి
- పర్మిషన్లతో కాదు... పనితోనే పదవులు
- సీనియార్టీ... సిన్సియార్టీ... సోషల్ రీ-ఇంజనీరింగ్ తో కమిటీ కూర్పు
- అహం వద్దు... బేషజాలకు పోవద్దు
- 2024కు ముందు జరిగిన ప్రతీ ఘటన గుర్తుంది... మనం చేసిన ప్రతీ పోరాటం గుర్తుంది
- గూగులే కాదు... స్వాతంత్ర్యం తెచ్చామని కూడా గొడ్డలి పార్టీ చెబుతుంది
- టీడీపీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభలో సీఎం చంద్రబాబు
- కొత్త కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించిన చంద్రబాబు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : ప్రతీ పోలింగ్ బూత్ పరిధిలో గతానికి మించి కూటమి పార్టీలకు ఓట్లు రావాలని టీడీపీ కొత్త కార్యవర్గానికి, నేతలకు, కార్యకర్తలకు పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. 2024లో వచ్చిన ఓట్లకంటే ఎక్కువ ఓట్లు రావాలని లీడర్లు, కేడర్ కు టార్గెట్ ఫిక్స్ చేశారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ కొత్త కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులతో ప్రమాణం చేయించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించారు. పాత–కొత్త కలయికతో టీడీపీ అధినాయకత్వం కమిటీలను ఏర్పాటు చేసింది. పార్టీ చరిత్రలో తొలిసారిగా మండల, క్లస్టర్ స్థాయి నేతలకు పొలిట్ బ్యూరోలో చంద్రబాబు, లోకేష్ చోటు కల్పించారు. కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని నిజం చేస్తూ పని చేసిన వారికే కమిటీల్లో పెద్ద పీట వేశారు.

మిగతా 2లో...

### రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం

## వినూత్న పథకం



- రోగాల ముందస్తు నివారణ లక్ష్యంగా ఒక్కొక్కరికి 47 రకాల పరీక్షలు
- ముఖ్యమంత్రి హామీ అమలు దిశగా నిర్ణయం
- సాలీనా రూ.163 కోట్ల వ్యయంతో 57 లక్షల మందికి సమగ్ర పరీక్షలు
- పథకాన్ని ఆమోదించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)**: రోగాల ముందస్తు నివారణ చర్యలకు ప్రాధాన్యతనిస్తూ వ్యక్తుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసేందుకు సమగ్ర వైద్య పరీక్షలు చేపడతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ అమలు దిశగా వైద్యారోగ్య శాఖ ప్రధాన నిర్ణయాన్ని తీసుకుంది. 104 సంచార వైద్య వాహనాల (వీవీఖం) ద్వారా సాలీనా రూ. 162.72 కోట్ల వ్యయంతో గుర్తించిన ప్రతి వ్యక్తికీ 47 రకాల వైద్య పరీక్షలు చేపట్టే పథకానికి వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారంనాడు ఆమోదం తెలిపారు. ఎన్సిడి సర్వేలో... వివిధ జబ్బులపాలైన లేదా అవకాశమున్న వారిగా గుర్తించిన వారితో పాటు సంక్షేమ విద్యా వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులతో కలిపి ఏడాదికి 56 లక్షల 40 వేల మందికి ఒక్కొక్కరికీ 47 రకాల పరీక్షలు చేస్తారు.

జబ్బులకు గురైన వారికి చికిత్స అందిస్తున్న ప్రస్తుత విధానానికి భిన్నంగా...పౌరుల ప్రస్తుత సమగ్ర ఆరోగ్య పరిస్థితిని వివిధ పరీక్షల ద్వారా మదింపు చేసి తద్వారా రోగాలను నివారించే దిశగా తగు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు పలు సందర్భాల్లో వైద్యారోగ్య శాఖను ఆదేశించారు. ఈమేరకు విస్తృత చర్చలనంతరం 104 వాహనాల ద్వారా అమలుకానున్న పౌరుల ఆరోగ్య తనిఖీ(సిటిజన్ హెల్త్ స్క్రీనింగ్) పథకానికి మంత్రి ఆమోదం తెలిపారు.

**కొత్త పుంతలు తొక్కనున్న 104 సేవలు** : ఇప్పటి వరకు 104 సంచార వైద్య వాహనాల ద్వారా గ్రామ స్థాయిలో 15 రోజులకోసారి 6 రకాల పరీక్షలు మాత్రమే జరుగుతున్నాయి. అవి...ర్యాండమ్ బ్లడ్ షుగర్, యూరిన్ షుగర్, హిమోగ్లోబిన్, మలేరియా వంటి వ్యాధుల నిర్ధారణకు ర్యాపిడ్ డయోగ్నాస్టిక్ టెస్ట్, యూరిన్ అల్బుమిన్ మరియు గర్భధారణ నిర్ధారణకు మూత్ర పరీక్ష. ఇవి కూడా ఎక్కువ భాగం అంతగా ఖచ్చితమైన ఫలితాలివ్వని ర్యాపిడ్ కిట్స్ ద్వారా జరుగుతున్నాయి. దీంతో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో వ్యక్తుల డిసీజ్ ప్రొఫైల్స్ మరియు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డుల తయారీ కావడంలేదు. దీనికి భిన్నంగా నూతన 104 సేవల అమల్లో భాగంగా 11

మిగతా2 లో..



### వాహనదారులకు ఊరట..

## పెట్రోల్ బంకుల్లో సాధారణ స్థితి

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** :రాష్ట్రంలో కొన్ని రోజులుగా ఊరిస్తున్న పెట్రోల్, డీజిల్ కష్టాలకు తెరపడింది. రాష్ట్రవ్యాప్తంగా ఇంధన సరఫరా పుంజుకోవడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకుంటున్నారు. మొత్తం 4,345 పెట్రోల్ బంకుల్లో కేవలం 47 బంకులు మినహా, మిగిలిన అన్ని చోట్లా నిల్వలు పుష్కలంగా అందుబాటులోకి వచ్చాయి. చమురు సంస్థల నుంచి బంకులకు సుమారు 3,714 కిలో లీటర్ల పెట్రోల్, 7,107 కిలోలీటర్ల డీజిల్‌ను అధికారులు విజయవంతంగా చేరవేశారు. దీంతో మెజారిటీ ప్రాంతాల్లో 'నో స్టాక్' బోర్డులు మాయమై,

మిగతా 2లో...

## నేడు టెన్త్ పరీక్ష ఫలితాలు

- మంత్రి లోకేష్ చేతుల మీదుగా విడుదల ఫలితాలు ఆన్‌లైన్‌లో తెలుసుకునే అవకాశం



**అమరావతి,(జర్నలిస్ట్ ఫైల్)** : ఏపీలో పదో తరగతి విద్యార్థులకు బిగ్ అలర్ట్. ఫలితాల విడుదల ముహూర్తం అధికారికంగా ప్రకటన వచ్చింది. ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. ఈ రోజు తెలంగా ణలో పది ఫలితాలు విడుదల కాగా... గురువారం ఏపీలో పదో తరగతి ఫలితా లను విడుదల చేయాలని నిర్ణయించారు. ఈ సారి ఫలితాలు.. మార్కులు వెంటనే తెలు సుకునే విధంగా బోర్డు ఏర్పాట్లు చేస్తోంది. గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా విద్యాశాఖమంత్రినారాలోకేశ్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఈ ఫలితాలను అధికారికంగా విడుదల చేస్తారు. పదో తరగతి లో ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం మొత్తం 6,40,916 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాశారు. ఇందులో బాలురు 3,28,652 మంది, బాలికలు 3,12,264 మంది వరకు ఉన్నారు. వీరంతా కూడా ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. మార్చి నెలలో ప్రారంభమైన ఈ పరీక్షలు ఏప్రిల్ 1తో పూర్తయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 23 జిల్లాల్లో చేపట్టిన మూల్యాంకనం ప్రక్రియ ఏప్రిల్ 15తో ముగిసింది. ఎస్పీలు, సీఎస్ లు, క్యాంపు ఆఫీసర్లు, ఉపాధ్యాయులు మూల్యాం కనాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. అయితే మార్కులను మాన్యువల్తో పాటు ట్యాబ్ ల్లోనూ నమోదు చేశారు.

వాట్సాప్ ద్వారా ఫలితాలు

వాట్సాప్ ద్వారా మార్కులు తెలుసుకొనే అవకాశం కల్పించారు. ఎక్కడా మార్కుల లెక్కింపులో పొరపాటు లేకుండా ఉండేందుకు ఈ ఏడాది ట్యాబ్లను తీసుకొచ్చారు.

మిగతా 2లో...



## హజ్ యాత్రికులకు నష్ట పరిహారం

- సకాలంలో లగేజీ చేరనందుకు స్పందన
- ప్రభుత్వ తక్షణ స్పందనతో కేంద్రం చర్యలు
- 177 మంది హజ్ యాత్రికుల అకౌంట్లకు పరిహారం జమ
- రాష్ట్ర మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి

మిగతా 3లో...

## డిసెంబర్ నాటికి అన్ని ప్రభుత్వ సేవలూ ఆన్‌లైన్



### శరవేగంగా డ్రోన్ సిటీ మొదటి దశ పనులు

### శాటిలైట్ సమాచారం వినియోగించుకునేలా కార్యాచరణ

### ఆర్టీజీ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : ప్రభుత్వ శాఖలు అందిస్తున్న అన్ని సేవలు ఈ ఏడాది డిసెంబర్ నాటికల్లా ఆన్‌లైన్‌లో అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర పరిధిలోకి అన్ని సేవలు తీసుకు వస్తే ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పని ఉండదని చెప్పారు. ఆర్టీజీఎస్‌పై వివిధ శాఖల ఉన్నతాధికారులతో క్యాంపు కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మనమిత్ర వాట్సప్ గవర్నెన్సు ద్వారా ప్రస్తుతం 1,035 సేవలు అందిస్తున్నామని తెలిపారు. వాట్సప్ గవర్నెన్సు సేవలు ప్రారంభించిన దగ్గర నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో 54 లక్షల మంది 1.78 కోట్ల సేవలు పొందారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. వాట్సప్ గవర్నెన్స్ సేవల వినియోగం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని సీఎం కు తెలిపారు.

మిగతా 3లో...

## పదవి వచ్చిందనే అహంకారం వద్దు



**మంగళగిరి(జర్నలిస్ట్ ఫైల్) :** పదవి వచ్చిందనే అహంకారం వద్దనీ, అందరినీ కలుపుకుని ముందుకుసాగాలని టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం పార్టీ కేంద్రకార్యాలయంలో నూతన కార్యవర్గ కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవం అనంతరం నిర్వహించిన శిక్షణ తరగతుల కార్యక్రమానికి మంత్రి హాజరై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పర్సనాలిటీ డెవలప్ మెంట్ క్లాస్ విన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. పార్టీ నాయకులు నియోజకవర్గాల్లో అందరినీ కలుపుకుని ముందుకు సాగాలి. మిమ్మల్ని ఎలా గుర్తించామో మీరు కూడా నాయకత్వాన్ని గుర్తించాలి. నాయకుల పనితీరుపై ప్రతి మూడు నెలలకోసారి బేరీజు వేస్తాం. నిన్నటి వరకు వేరు, ఈ రోజు నుంచి వేరు. మీరు చేసే ప్రతి పని పార్టీకి వర్తిస్తుంది. మీరు మంచి చేస్తే పార్టీకి మంచి జరుగుతుంది. ప్రతి అంశంపైనా అవగాహన ఉండాలి. పార్టీ నిర్మాణం, నిర్వహణపై అవగాహన పెంచుకోవాలి. సమన్వయంతో ముందుకుసాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం వినూత్న పధకం



(మొదటి పేజీ తరువాయి)

అంశాలకు సంబంధించి గుర్తించిన ప్రతి వ్యక్తికీ మొత్తం 47 రకాల పరీక్షలు జరుగుతాయి. వీటి వివరాలు: కాలేయ సంబంధిత పరీక్షలు(ఎల్ఎఫ్టి)-8, మూత్ర విశ్లేషణ-6, కొవ్వు సంబంధిత పరీక్షలు(లిపిడ్ ప్రొఫైల్)-5, తెల్ల రక్త కణాల కౌంట్-5, ఎర్ర రక్త కణాల కౌంట్-5, ఎలక్ట్రొలైట్ పరీక్షలు-4, మూత్ర పిండాల పరీక్షలు(ఆర్ ఎఫ్టి)-3, గ్లూకోజ్ పరీక్షలు-3, కోయాగ్యులేషన్ పరీక్షలు(రక్తం గడ్డకట్టడానికి సంబంధించి)-2, ఇఎస్ఆర్( ఇన్ఫెక్షన్‌కు సంబంధించి)-1 తోపాటు 5 ఇతర పరీక్షలు.

**ప్రయోజనం :** ఈ సమగ్ర వైద్య పరీక్షల ఫలితాల ఆధారంగా పౌరుల ఆరోగ్య స్థితికి సంబంధించి వ్యక్తిగత స్థాయిలో డిసీజ్ ప్రొఫైల్స్ మరియు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులను రూపొందించి సంజీవని పథకం కింద ఆయా వ్యక్తులకు ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ముమ్ముందు రోగాల నివారణకు చేపట్టాల్సిన విషయాలపై తగు సూచనలు అందించడం జరుగుతుంది. ఈమేరకు ఈ సమగ్ర వైద్య పరీక్షల ప్రారంభం రాష్ట్ర ప్రజల ఆరోగ్య సంరక్షణ దిశగా ఎంతో ప్రాముఖ్యమైన చర్య అని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు.

**సర్వీస్ ప్రొవైడర్ పాత్ర :** మొదటి దశలో ఐదేళ్ల కాల పరిమితితో కూడిన ఈ పథకంలో భాగంగా...మొత్తం 904 వాహనాలతో 104 సంచార వైద్య సేవల్ని నిర్వహిస్తున్న సర్వీస్ ప్రొవైడర్ ప్రతి వాహనంలోనూ సెమీ ఆటోమెటిక్ బయో కెమిస్ట్రీ ఎనలైజర్, సిబిసి మెషీన్ 3 పార్ట్ ఎనలైజర్, మైక్రోస్కోప్ మరియు ఇంక్యుబేటర్‌ను స్వంత ఖర్చుతో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. వీటితో పాటు వివిధ పరీక్షల నిర్వహణకు అవసరమయ్యే రిఏజెంట్లను ఇతర వస్తువులను కూడా సమకూర్చాలి. ప్రతి వాహనం రోజుకి 20 మంది చొప్పున నెలలో 26 పని దినాల్లో మొత్తం 520 మందికి 47 చొప్పున పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది.

**సత్వర ప్రారంభానికి మంత్రి ఆదేశం :** విస్తృత ప్రయోజనాల లక్ష్యంగా రూపొందించిన ఈ పథకాన్ని అతి త్వరలో ప్రారంభించడానికి తగు చర్యలు చేపట్టాల్సిందిగా శాఖ ఉన్నతాధికారులను మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. రెండు నెలల్లో ఈ సేవల్ని ప్రారంభించడానికి కృషి చేస్తున్నామని అధికారులు మంత్రికి వివరించారు.

## వాహనదారులకు ఊరట.. పెట్రోల్ బంకుల్లో సాధారణ స్థితి



(మొదటి పేజీ తరువాయి)

రవాణా వ్యవస్థ తిరిగి గాడిలో పడింది.

**ఇంకా కొన్నిచోట్ల...** అయితే పశ్చిమగోదావరి, కడప, తిరుపతి జిల్లాల్లో మాత్రం ఇంకా కొన్నిచోట్ల కొరత కొనసాగుతోంది. ఈ మూడు జిల్లాల్లో పదికిపైగా బంకుల్లో స్టాక్ అందుబాటులో లేకపోవడంతో అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. మూతపడిన ఆయా బంకులకు యుద్ధప్రాతిపదికన ఇంధనాన్ని తరలించేందుకు రవాణా చర్యలు చేపట్టారు. ఒకటి రెండు రోజుల్లో ఈ జిల్లాల్లో కూడా పరిస్థితి పూర్తిగా చక్కబడుతుందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

## నేడు టెన్త్ పరీక్ష ఫలితాలు



(మొదటి పేజీ తరువాయి)

మొదట్లో ట్యాబ్ లో ఎంట్రీ చేసే క్రమంలో కొంత జాప్యం జరిగినప్పటికీ.... చివరగా ఈ ప్రక్రియ కూడా పూర్తి అయింది. సాంకేతిక ప్రక్రియను, కోడింగ్, డీకోడింగ్ సాంకేతిక పనులను కూడా వేగంగా పూర్తి చేశారు. దీంతో త్వరగానే ఫలితాలను సిద్ధం చేశారు. ఏపీ పదో తరగతి ఫలితాలను https://www.bse.ap.gov.in/ వెబ్ సైట్ లేదా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మనమిత్ర వాట్సాప్ లో చెక్ చేసుకోవచ్చు. హాల్ టికెట్ నెంబర్ ఎంట్రీ చేస్తే ఫలితాలు డిస్ ప్లే అవుతాయి. అదే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన మన మిత్ర వాట్సప్ ద్వారాను ఫలితాలను తెలుసుకునే అవకాశం కల్పిస్తున్నారు. మొబైల్లో 95523 00009 నంబర్ కు హాల్ టికెట్ నెంబర్ పంపటం ద్వారా ఫలితాలను వెంటనే తెలుసుకొనే అవకాశం కల్పించారు.

# కార్యకర్తలే నా ధైర్యం!

(మొదటి పేజీ తరువాయి)

తెలుసుకుంటున్నా. ఓ వైపు బాధ్యత మరోవైపు ఈ బరువును కూడా మోయాల్సిన అవసరం ఉంది. ఇది కేవలం నా ఒక్కడి వల్ల కాదు. వేదికపై ఉన్న పొలిట్ బ్యూరో సభ్యులు, వేదిక ముందున్న నాయకులవైపు నేను చూస్తున్నా. కలిసికట్టుగా మనం చేయాలి, కలిసికట్టుగా మనం ముందుకు వెళ్లాలి. అప్పుడే మనం అనుకున్నది సాధించగలం. నేను ఒక్కడినే చేయగలననే అహంకారం నాకు లేదు. లోకేషే అన్నీ చేయగలుగుతాడని మీరనుకుంటే పొరపాటు పడినట్లే.

**నాడు, నేడు, ఎప్పుడూ కార్యకర్తలకు అండగా నిలబడతా :** నాడు, నేడు, ఎప్పుడూ కార్యకర్తలకు అండగా నిలబడతానని పాదయాత్రలో హామీ ఇచ్చా. నియోజకవర్గ పర్యటనల్లో నేను, చంద్రబాబు గారు ముందుగా కార్యకర్తలను కలుస్తున్నాం. చివరివ్యక్తితో ఫోటో దిగిన తర్వాతనే తిరిగిరావడం జరుగుతోంది. ఐదేళ్లలో నరకం అనుభవించాం. అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. ఇక్కడున్న ప్రతి నాయకుడిపై అక్రమ కేసులు పెట్టారు, వేధించారు. పుంగనూరు నియోజకవర్గంలో నామినేషన్ పత్రాలు లాక్కోవాలని అనుకున్నప్పుడు తొడగొట్టి మీసాలు మెలేసిన అంజిరెడ్డి తాత నాకు స్ఫూర్తి. మెడపై కత్తి పెట్టినా జై తెలుగుదేశం, జై చంద్రబాబు అని నినదించి ప్రాణాలు కోల్పోయిన తోట చంద్రయ్య నాకు ఆదర్శం. పల్నాడులో రక్తం కారుతున్నా చివరి ఓటు పడేవరకు బూత్‌లో నిలబడిన మంజుల నాకు స్ఫూర్తి. వారి నాయకుడిని విమర్శిస్తున్నారని కన్నుపోయే విధంగా చెన్నుపాటి గాంధీపై దాడి చేశారు. అయినా ఎత్తిన జెండా దించకుండా, మడమ తిప్పకుండా జై తెలుగుదేశం అని నినదించిన చెన్నుపాటి గాంధీ నాకు స్ఫూర్తి.

**పార్టీ సిద్ధాంతాలే మనకు బలమైన పునాది :** కోటి సభ్యత్వాలతో రికార్డ్స్ బద్దలు కొట్టాం. ప్రమాదబీమా రెండు లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాం. ఇప్పటివరకు సుమారుగా కార్యకర్తల సంక్షేమం కోసం రూ.160 కోట్లు ఖర్చు చేశాం. విద్య, వైద్యం, స్వయం ఉపాధికి సాయం అందిస్తున్నాం. కార్యకర్తలకు అండగా నిలబడతాం. 44 ఏళ్ల ప్రయాణంలో పడ్డాం, లేచాం కానీ నిలబడ్డాం. ఎప్పుడూ అధైర్యపడలేదు. దానికి ప్రధాన కారణం మన సిద్ధాంతాలు. సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్లని చెప్పిన గొప్ప నాయకుడు అన్న ఎన్టీఆర్. ఆయన ఆశయాలను కొనసాగించుకుంటూ వచ్చాం. మారుతున్న కాలానికి అనుగుణంగా మనం 6 శాసనాలు రూపొందించుకున్నాం. అందులో మొదటిది తెలుగుజాతి విశ్వఖ్యాతి, యువగళం, స్త్రీశక్తి, పేదల సేవలో-సామాజిక న్యాయం, అన్నదాతకు అండగా, కార్యకర్తే అధినేత. మన పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి బలంగా తీసుకుని వెళ్లాలి. మనం అందరం సిద్ధాంతాల కోసం పనిచేయాలి.

**సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల బండిలా నడిపిస్తున్నాం :** గడిచిన రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల బండిలా నడిపిస్తున్నాం. మనం అందిస్తున్న సంక్షేమం దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వడం లేదు. రూ.200 పెన్షన్‌ను రూ.2 వేలు చేసింది మనం. ఇప్పుడు రూ.4వేల పెన్షన్ ఇస్తోంది మనమే. దివ్యాంగులకు రూ.6వేలు, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15వేలు ఇస్తోంది మనమే. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెన్షన్ ఇవ్వడం లేదు. ధనిక రాష్ట్రాలు కూడా ఇవ్వడం లేదు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చినమాట నిలబెట్టుకుంటున్నాం. దీపం పథకం కింద ఏటా ఉచితంగా 3 సిలిండర్లు అందిస్తున్నాం. 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేశాం. 6వేల కానిస్టేబుళ్ల పోస్టులు భర్తీ చేశాం. 10,060 పోస్టులతో జాబ్ కేలండర్ విడుదల చేసిందీ మనమే. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికివందనం ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ ఇచ్చాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాం. ఐదేళ్ల అధికారంలో ఉండి రోడ్డు మీద గుంతలు పూడ్చలేదు. ఇప్పుడు గుంతలు పూడ్చి, రోడ్లు వేస్తున్నాం. చేయాల్సిన పనులు ఇంకా ఉన్నాయి. కలిసికట్టుగా మనం ముందుకు వెళ్దాం. పెట్టుబడుల్లో కూడా ఏపీ నెం.1. దేశానికి వంద రూపాయలు పెట్టుబడి వస్తే మన రాష్ట్రానికి 25 రూపాయల పెట్టుబడి వస్తోంది. మనది గూగుల్.. వారిది గొడ్డలి. ఒక బ్రాండ్ అంబాసిడర్ గా చంద్రబాబు గారు అహర్నిశలు కష్టపడుతున్నారు. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్, రెన్యూ, టీసీఎస్, కాగ్నిజెంట్, రిలయన్స్.. ఇలా చెప్పుకుంటూ పోతే 800 ముఖ్యమైన ప్రాజెక్ట్స్ మన రాష్ట్రానికి వచ్చాయి. యుద్ధప్రాతిపదికన గ్రౌండింగ్ చేస్తున్నాం.

**మీ సినిమా విధ్వంసం, మా సినిమా అభివృద్ధి :** మనకి సినిమా చూపిస్తా అంటున్న రప్పా, రప్పా బ్యాచ్ కి ఒకటే చెబుతున్నా. మీ సినిమా విధ్వంసం.. మా సినిమా అభివృద్ధి. మీ అందరి బాలయ్య నా ఒక్కడికే ముద్దుల మామయ్య బాలయ్య బాబు తొడకొడితే ఒక్కరు కూడా ఉండరు. ఈ సైకో బ్యాచ్ బతకదు. మీ సినిమాకు ఎండ్ కార్డ్ వేసేది మా పసుపు సైన్యమే. ఇది గుర్తుపెట్టుకోండి.

**ప్రజల చుట్టూ తిరిగితే.. పార్టీ మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తుంది :** మై టీడీపీ యాప్ ద్వారా పనిచేసే వారిని గుర్తిస్తున్నాం. టెక్నాలజీతో అనుసంధానం కావాలి. మై టీడీపీ యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలి. మీరు చేసే ప్రతి కార్యక్రమం పార్టీకి తెలియజేస్తే.. తప్పనిసరిగా జల్లెడ పట్టి మిమ్మల్ని వెతుక్కుంటూ తెలుగుదేశం పార్టీ వస్తుంది. ప్రజల చుట్టూ తిరిగి వారి సమస్యలను పరిష్కరిద్దాం. కచ్చితంగా తెలుగుదేశం పార్టీ గుర్తిస్తుంది. గదుల్లో కూర్చొని పనిచేస్తే మన ఆశయాలు సాధించలేం. దీనిని అందరూ గుర్తుపెట్టుకోవాలి.

**మండల పార్టీ అధ్యక్షురాలు, క్లస్టర్ ఇంఛార్జ్ ను పొలిట్ బ్యూరో సభ్యులుగా నియమించిన ఘనత టీడీపీది :** నేను బయట ఎంత పోరాడతానో పార్టీ లోపల అంత పోరాడతాను. పార్లమెంట్ వ్యవస్థ తీసుకురావడానికి ఎంతో కష్టపడ్డాను. నేను నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరాడాను. మన పార్టీలో అలక అనే జబ్బు ఉంది. అలిగి ఇంట్లో పడుకుంటే నష్టపోయేది మనమే. అనుకున్న లక్ష్యాలు సాధించేవరకు అహర్నిశలు కష్టపడదాం. పార్టీ లోపల పోరాడదాం. ఒక్కసారి నిర్ణయం తీసుకున్న తర్వాత తూచా తప్పకుండా పాటించాలి. చిన్న కుటుంబంలో కూడా విభేదాలు ఉంటాయి. కలిసి కూర్చొని మాట్లాడుకోవాలి. పార్టీలో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కదలిక రావాలి. గ్రామ కమిటీలో పనిచేసిన వారు మండల కమిటీకి రావాలి. మండలస్థాయి నుంచి పార్లమెంట్ స్థాయికి, పార్లమెంట్ నుంచి రాష్ట్ర స్థాయికి, అక్కడి నుంచి జాతీయ కమిటీ, పొలిట్ బ్యూరో వరకు రావాలి. అప్పుడే పార్టీలో కదలిక వస్తుంది. మార్పు అనేది నిరంతర ప్రక్రియ. టర్మ్ లిమిట్స్ గురించి కూడా నేను అనేకసార్లు మాట్లాడాను. ఈ రోజు మండల పార్టీ అధ్యక్షురాలు, క్లస్టర్ ఇంఛార్జ్ ను ఏకంగా పొలిట్ బ్యూరోలో కూర్చోబెట్టిన ఘనత మన జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడుది.

**ప్రభుత్వ కొనసాగింపు చాలా ముఖ్యం :** ప్రభుత్వ కొనసాగింపు అనేది చాలా ముఖ్యం. గుజరాత్, ఒడిశా లాంటి రాష్ట్రాల్లో ఒకే ప్రభుత్వం వరుసగా ఉండటం వల్ల ఆయా రాష్ట్రాలు అభివృద్ధి చెందాయి. గడిచిన ఐదేళ్లు చాలా నష్టపోయాం. విధ్వంస పాలన మనం చూశాం. అందుకే మనం అందరం కష్టపడాలి. అహర్నిశలు పోరాడాలి. 2029లో మళ్లీ ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా మనం పనిచేయాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ నడుస్తోంది. విశాఖ ఉక్కును కాపాడుకున్నాం, విశాఖ రైల్వే జోన్ సాధించుకున్నాం. త్వరలో కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేస్తాం. అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయి. దేశంలో ఏ రాష్ట్రానికీ పార్లమెంట్ సాక్షిగా ఇదీ రాజధాని అని చెప్పలేదు. ఒక్క అమరావతి విషయంలోనే చెప్పారు. కేంద్రంలో మన ప్రభుత్వం ఉండటం వల్లే ఇది సాధ్యమైంది. పోలవరానికి నిధులు తీసుకువచ్చాం. చంద్రబాబు గారి అక్రమ అరెస్ట్ సమయంలో పవనన్న అండగా నిలిచారు. కనీసం పదిహేనేళ్లు ఎన్డీయే ప్రభుత్వం కొనసాగాలని పవనన్న స్పష్టంగా చెప్పారు. పొత్తు ధర్మం అందరం పాటించాలి. కలిసికట్టుగా పోరాడాలి. మన రాష్ట్రాన్ని మనం కాపాడుకోవాలి. దీనికి మనందరి సహకారం చాలా అవసరం.





**రాష్ట్రంలో క్రెడిట్ చోరీ జబ్బున్న నాయకుడు ఉన్నారు :** మన రాష్ట్రంలో క్రెడిట్ చోరీ జబ్బున్న నాయకుడు ఉన్నారు. సారీ.. మన రాష్ట్రంలో కాదు.. బెంగళూరులో ఉంటారాయన. ఇప్పుడు ఆయనది BEN-TA-Ñ. మూడు రోజులు బెంగళూరులో, మూడు రోజులు హైదరాబాద్ లో, ఒకరోజు తాడేపల్లిలో ఉంటారు. ఒక్కకంపెనీ తీసుకురారు, ఒక్క పనీ పూర్తిచేయరు. మనం తీసుకువస్తే మేమే చేశామంటారు. గూగుల్ ఇందుకు ఉదాహరణ. మొదటి మీటింగ్ విశాఖలో మనం రహస్యంగా పెట్టుకున్నాం. తర్వాత నేను ఫాలోఅప్ చేశా. వారు వచ్చి సీఎం గారిని కలిశారు. వారు రెండు, మూడు మార్పులు కావాలి చట్టంలో అంటే.. కేంద్రంతో మాట్లాడాం. ఇప్పుడు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారు. గూగుల్ కు భూములు కేటాయించవద్దని ఆ పార్టీ ఎంపీనే కోర్టులో పిల్ వేస్తారు. ఎంత అన్యాయమో మనం ఆలోచించాలి. దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. వివేకానందరెడ్డిని వారే చంపి నెపం మనపై వేశారు. దుష్ప్రచారాలను తిప్పికొట్టలేకపోయాం. మనందరిపై బాధ్యత ఉంది. క్రెడిట్ చోరీ డిజార్డర్ ఉన్న వ్యక్తి ఇంకా అనేక అబద్ధాలు చెబుతాడు. ప్రజలను మభ్యపెడతారు. మనం తిప్పికొట్టాల్సిన బాధ్యత ఉంది.

**నాయకులను తయారుచేద్దాం :** ఈ భూమిపైన ఎవరూ శాశ్వతం కాదు.. టీడీపీ అనే వ్యవస్థ శాశ్వతం. మనం పార్టీని బలోపేతం చేద్దాం. పదిమంది నాయకులను తయారుచేద్దాం. సామన్య కార్యకర్తను నాయకుడిగా తయారుచేద్దాం. అహర్నిశలు కృషిచేసి పార్టీని బలోపేతం చేద్దాం. ఈ రోజు పార్టీ ఒక వ్యక్తిని ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడిగా, సెక్రటరీగా, ఆర్గనైజ్ సెక్రటరీగా గుర్తించింది అంటే.. మన చంద్రబాబునాయుడు గారు జల్లెడ పట్టి గుర్తించడం జరిగింది. కాబట్టి వారిని గౌరవించాలి. వారి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి. అహంకారం ఉంటే ఏమవుతుందో మనం 2024 ఎన్నికల్లో చూశాం. 151 కాస్తా 11 అయ్యాయి. ప్రతిపక్ష హోదా రాలేదు. మనం కలిసికట్టుగా పనిచేద్దాం. మన సమస్యలు మనమే పరిష్కరించుకుందాం. నిత్యం ప్రజల్లో ఉండాలి. ప్రజల సమస్యలు పరిష్కరించాలి.

**మీ త్యాగాలతోనే నేను ఈ స్థాయికి వచ్చాను :** చిన్న వయసులో నాకు అద్భుతమైన అవకాశం ఇచ్చారు. నేను ఈ స్థాయికి వచ్చానంటే దానికి కారణం వేదికపై ఉన్న నాయకులు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కోటిమంది కార్యకర్తలు. మీ త్యాగాలతోనే నేను ఈ స్థాయికి వచ్చాను. ఆ రోజు మీరు నాతో నడిచారు కాబట్టే యువగళం పాదయాత్ర సక్సెస్ అయింది. నా వెనుక ఉండి ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకెళ్తున్నారు. ఏ చిన్న సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురావాలి. నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నన్ను మీరందరూ నియమించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ బాధ్యతను నేను స్వీకరిస్తూ అహర్నిశలు కృషిచేస్తా. మీకోసం, కార్యకర్తల కోసం, ఆంధ్రుల కోసం, తెలుగుజాతి కోసం నేను పనిచేస్తానని హామీ ఇస్తున్నా. అద్భుతమైన అవకాశం ఇచ్చిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# చేసిన అభివృద్ధి చెబుదాం...



(మొదటి పేజీ తరువాయి)

సీనియర్ల సారధ్యం... జూనియర్ల దూకుడును సమపాళ్లలో కలుపుతూ కమిటీల నియామకాన్ని చేపట్టారు. గతంలో సోషల్ మీడియాలో యాక్టీవుగా పనిచేసిన వారికి కమిటీలో చోటు కల్పించారు. ఎన్టీఆర్, చంద్రబాబు అధ్యక్షులుగా ఉన్నప్పుడు... లోకేష్ వర్కింగ్ ప్రెసిడెంటుగా బాధ్యతలు స్వీకరిస్తున్న కమిటీల్లోనూ యనమల రామకృష్ణుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి వంటి వారు కీలక బాధ్యతలు చేపట్టారు. కొత్త కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో వర్కింగ్ ప్రె0 లసిడెంట్ నారా లోకేష్ హైలెట్ గా నిలిచారు. పార్టీలో కొత్తగా కొలువు తీరిన కార్యవర్గానికి.. నేతలకు, కేడర్ కు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు మాట్లాడుతూ..."మరో 3 ఏళ్లలో మళ్లీ ఎన్నికలు వస్తాయని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలి. రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం చేసేందుకే కూటమికి ప్రజలు ఓట్లేశారు. వచ్చే ఎన్నికల్లో 2024లో వచ్చిన ఓట్లకంటే ఎక్కువ ఓట్లు రావాలి... అప్పుడే బాగా పని చేసినట్టు. ఓటు బ్యాంక్ నిత్యం పెరుగుతూనే ఉండాలి. పార్టీ ప్రతిష్ట పెరిగేలా ప్రతి ఒక్కరూ పని చేయాలి. పార్టీ శాశ్వతంగా ఉండాలి.. తెలుగుదేశం బాగుంటే.. రాష్ట్రం బాగుంటుంది. రాష్ట్రంలో చేసిన అభివృద్ధిని.. ఇస్తోన్న సంక్షేమాన్ని... తెచ్చిన మార్పును... పడిన కష్టాన్ని ప్రజలకు చెబుదాం. ప్రతిదీ నిష్టతో.. మనస్సుతో.. భవిష్యత్తు కోసం పని చేయాలి. స్థానిక సంస్థల ఎన్నికలు వన్ సైడ్ గా ఉంటాయి."అని చంద్రబాబు చెప్పారు.

**తలవంచని... మీసం మేలేసే కేడర్ టీడీపీ సొంతం... :** "ఎన్నో వడపోతలు, లెక్కలు, ఈక్వేషన్లతో కమిటీలను ఏర్పాటు చేశాం. సీనియర్లను గౌరవిస్తూ... కొత్తవారికి అవకాశాలు ఇస్తూ.. కష్టపడిన వారికి చోటిస్తూ కమిటీలను ఏర్పాటు చేశాం. తెలుగుదేశం కార్యకర్తలు ఎప్పుడూ మీసం మేలేస్తారు.. ఎవ్వరికీ తలవంచరు. తెలుగుజాతి ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ ఉంటుంది. కార్యకర్తే అధినేత అనేది నినాదంగా కాదు... విధానంగా మార్చుకున్నాం. మండల పార్టీ అధ్యక్షురాలికి.. క్లస్టర్ ఇన్చార్జికి పొలిట్ బ్యూరోలో స్థానం కల్పించాం. మహిళలకు ఎక్కువగా అవకాశాలిచ్చాం. మహిళా బిల్లుకు పూర్తిగా మద్దతిచ్చాం. చదువుకున్న వారికి మంత్రి పదవులిచ్చి ప్రోత్సహించాం. రామ్మోహన్నాయుడు, శబరి, రాజేష్ వంటి వారిని జాతీయ ప్రధాన కార్యదర్శులుగా చేసుకున్నాం. సినీయార్టీ, సిన్సియార్టీ, సోషల్ రీ-ఇంజనీరింగ్ వంటి కసరత్తు చేసి కమిటీ కూర్పు చేపట్టాం. ప్రతిపక్షంలో లోకేష్ చాలా కీలక పాత్ర పోషించారు. కేడర్ ను నిరంతరం మోటివేట్ చేశారు. అధికారంలోకి వచ్చాక.. పార్టీని గేరప్ చేశారు. ట్రైనింగ్ క్లాసులు మొదలుకుని... కార్యకర్తల సంక్షేమ బాధ్యతలను లోకేష్ సమర్థవంతంగా నిర్వహించారు. 20లక్షల మందికి ఉద్యోగాలిస్తామనే హామీని నెరవేర్చేందుకు లోకేష్ కృషి చేస్తున్నారు. ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలు ఏపీకి వచ్చాయంటే కారణం లోకేషే. లోకేష్ సమర్థతను గుర్తించే వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించాం. వర్కింగ్ ప్రెసిడెంట్ అనేది పదవి కాదు.. అత్యున్నత బాధ్యత. అప్పగించిన పదవిని బాధ్యతతో నిర్వహించాలి. 2024కు ముందున్న పరిస్థితులన్నీ అందరికీ తెలుసు. నాకు ప్రతి ఘటనా... ప్రతి ఒక్కరి పోరాటం నాకు గుర్తుంది. కార్యకర్తలు పడ్డ కష్టాలు నాకు గుర్తున్నాయి."అని సీఎం చెప్పారు.

**గాడిన పెడుతున్నాం... లక్ష్యాలను చేరుకుంటున్నాం :** "వెంటిలేటర్ మీదున్న ఆర్థిక వ్యవస్థను కేంద్ర సాయంతో గట్టెక్కిస్తున్నాం. ఒక్కొక్కడుగు వేస్తున్నాం... వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం. నిలిచిన కేంద్ర పథకాలను పునరుద్ధరించాం. అప్పులను రీ-షెడ్యూల్ చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చాం. సంక్షేమం అందిస్తున్నాం. సుపరిపాలనతో వాట్సాప్ సేవలు అందిస్తున్నాం. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఇరిగేషన్ ప్రాజెక్టులు పరుగులు పెట్టిస్తున్నాం. పోలవరం, అమరావతి పనులు చేపడుతున్నాం. స్టీల్ ప్లాంట్ ను రివైవ్ చేయగలుగుతున్నాం. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడుకున్నాం. రాష్ట్రానికి గత పాలనలో పోయిన బ్రాండ్.. నమ్మకాన్ని తిరిగి తీసుకురాగలిగాం. స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తున్నాం. విధ్వంసమైన విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించాం. ట్రూ అప్ ఛార్జీ భారం భరిస్తున్నాం. ట్రూ డౌన్ ఛార్జీల ద్వారా ప్రజలపై విద్యుత్ భారం తగ్గిస్తున్నాం. కరెంట్ ఛార్జీల పెంచకుండా పాలన చేపడుతున్నాం. విద్యుత్ కొనుగోళ్ల ధరలు తగ్గించేలా చర్యలు చేపడుతున్నాం. గతేడాది 30 పైసలు తగ్గించాం... మరో 30 పైసలు తగ్గించేలా ప్రణాళికలు రూపొందించాం. కరెంట్ ఛార్జీలు తగ్గించే ఆలోచనతో పని చేస్తున్నాం. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు పూర్తి చేసుకుంటున్నాం. విశాఖను టెక్ నగరంగా మారుస్తాం. రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం. నిధుల లభ్యత తక్కువగా ఉన్నా... సమర్థ పాలనతో పనులన్నీ చేస్తున్నాం. తెలంగాణలో రాష్ట్ర ఆదాయంలో జీతాలకు 45 శాతం ఖర్చు పెడుతోంటే... మన రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో 99 శాతం జీతాలకు ఖర్చు పెడుతున్నాం. అభివృద్ధి-సంక్షేమం ఆగకూడదని నిరంతరంగా కార్యక్రమాలు చేపడుతున్నాం. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని.. ఎంతో కష్టపడి పని చేస్తున్నాం. ఠంచనుగా ఒకటో తేదీనే పెన్షన్లు ఇస్తున్నాం. దేశంలోని బెస్ట్ పాలసీలను అమలు చేస్తున్నాం."అని సీఎం వివరించారు.

**గొడ్డలి పార్టీకి జజణ సోకింది :** "మనం చేసిన మంచినే కాదు... ప్రత్యర్థుల కుట్రలను ప్రజలకు వివరించాలి. గొడ్డలి పార్టీ చేస్తున్న చెడును అనునిత్యం ప్రజలకు చెప్పాలి. అధికారంలో ఉండగా నాశనం చేసింది చాలక.. ఇప్పుడూ కుట్రలు చేస్తున్నారు. కిల్లింగ్ మనస్తత్వంతో ఉన్న పార్టీకి సంక్షేమం పట్టదు... అభివృద్ధి గిట్టదు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు తీసుకురావాలంటే వాటిని అడ్డుకునే ప్రయత్నం ప్రత్యర్థులు చేస్తున్నారు. ఇంత అడ్డుకుంటున్నా... పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయి. ప్రత్యర్థి పార్టీ కుట్రలకు కాలం చెల్లింది. ౹జజణ అనేది ఓ వ్యాధి... గొడ్డలి పార్టీకి జజణ వ్యాధి సోకింది. క్రెడిట్ చోరీ డిజార్డరుతో గొడ్డలి పార్టీ మానసిక అనారోగ్యానికి గురైంది. వీళ్లని ఇలాగే వదిలేస్తే... దేశానికి స్వాతంత్ర్యం కూడా తామే తెచ్చానని చెబుతారు. ఆపరేషన్ సింధూర్ కు అవసరమైన డ్రోన్లను కూడా తామే పంపామని గొడ్డలి పార్టీ చెప్పేలా ఉంది. మనకే అనుమానం వచ్చేలా ఫేక్ ప్రచారం చేయడంలో గొడ్డలి పార్టీ ముందుంటుంది. సొంత బాబాయి వివేకాను హత్య చేసి నెపం మనపై నెట్టారు. వాళ్ల కార్యకర్తను కారుతో తొక్కించి... ఆ పాపాన్ని మన పైకే నెట్టారు. కబ్జా చేసిన ఆస్తుల కోసం కడపలో అనుచరుడినే చంపేశారు... వాస్తవాలు బయటపడితే ఎదురు దాడి చేస్తున్నారు. నా జీవితంలో రాజకీయ నేతలతో పోరాడాను కానీ... నేరస్తులతో పోరాడలేదు. తొలిసారిగా నేరస్తులతో పోరాడుతున్నాం. ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి. మనది అభివృద్ధి.. వాళ్లది అవినీతి... మనది వికాసం... వాళ్లది విధ్వంసం. మనం రిలాక్స్ అయితే.. అబద్ధాలు ప్రపంచమంతా తిరుగుతాయి. అందుకే ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలి."అని టీడీపీ జాతీయాధ్యక్షుడు దిశా నిర్దేశం చేశారు.

**ఫ్లెక్సీల కోసం... కుర్చీల కోసం గొడవలొద్దు... :** "తెలుగుదేశం పార్టీ అంటేనే క్రమశిక్షణ. కార్యకర్తల నుంచి అధ్యక్షుడి వరకు క్రమశిక్షణతో పని చేయడం పార్టీ మూల సిద్ధాంతం. ప్రజలతో సౌమ్యంగా ఉండాలి... అందుబాటులో ఉండాలి. ప్రజలకు-ప్రభుత్వానికి వారధిగా ఉండాలి. నేతలు.. కార్యకర్తలు తప్పు చేస్తే పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. ఈ మధ్య కొన్ని సంఘటనలు జరిగాయి.. నేను చాలా మనస్థాపానికి గురయ్యాను. మనం సుపరిపాలనా యజ్ఞం చేస్తున్నాం.. మన వాళ్లు కూడా సరిగా వ్యవహరించకుంటే బాధ కలుగుతుంది. నేను-పవన్ కళ్యాణ్ చక్కగా ఉంటున్నాం. మంచి రిలేషన్ కొనసాగిస్తున్నాం. ఇదే క్షేత్ర స్థాయిలో ఉన్న కార్యకర్తలు కూడా వ్యవహరించాలి. బీజేపీని కలుపుకుని వెళ్లాలి.. రాష్ట్రానికి-కేంద్రానికి గ్యాప్ లేదు.. రాకూడదు. చిన్నపాటి కలహాలు కూడా రాకూడదు... ఫ్లెక్సీల దగ్గర, ఫొటోల దగ్గర, కుర్చీల దగ్గర గొడవలొద్దు. మంత్రులు, ఎమ్మెల్యేలు సహా గ్రామ స్థాయి కార్యకర్తలు దీన్ని గుర్తు పెట్టుకోవాలి."అని చంద్రబాబు హితవు పలికారు.

**ప్రజలు గమనిస్తున్నారనే స్పృహతో ఉండాలి... :** "నేతలు, కార్యకర్తలు అతిగా ప్రవరిస్తే ప్రజలు హర్షించరు. గతంలో పాలకుల గర్వాన్ని, అహంకారాన్ని చూశాం... ప్రజలు ఆ పార్టీకి బుద్ధి చెప్పారు. బూతులు, వివాదాలు, దాడులు, గొడవలు, సెటిల్మెంట్లకు దూరంగా ఉందాం. మనకు ప్రజలు సహకరించారు.. నమ్మకం పెట్టుకున్నారు.. ప్రస్తుతం ప్రజలు మనల్ని గమనిస్తున్నారు. ఎవరైనా అధికారం ఉందని ఇగోలకు పోతే.. భవిష్యత్తులో నష్టం జరుగుతుంది. నేతలు తమ కింద వాళ్లకు కూడా సత్ప్రవర్తనను నేర్పించాలి. కీలక పదవుల్లో ఉన్న వారు తప్పు చేస్తే మీడియాలో హెడ్డింగులు వస్తాయి. అనునిత్యం పని చేయడంతోపాటు.. పార్టీ క్రమశిక్షణను కూడా కాపాడాలి. వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా ఉండొద్దు... మళ్లీ మళ్లీ ఎన్నిక కావాలి. అందరూ మనస్పర్థలు లేకుండా పని చేయాలి. తాను లేకుండా ఎంపీ తమ ప్రాంతానికి రాకూడదని ఎమ్మెల్యేలు అనడం కరెక్ట్ కాదు. టిక్కెట్ ఇచ్చిన వారి వెంటే కేడర్ ఉంటారు. ఇదే టీడీపీ స్పెషాల్టీ. లీడర్లు ఈ విషయాన్ని నిత్యం గుర్తుంచుకోవాలి. పర్మిషన్లతో పదవులు ఇవ్వరు.. పని చేసిన వారికే పదవులిస్తాం. అన్నీ తెలుసని తప్పులు చేయొద్దు.. నేర్చుకుందాం.. రాష్ట్రానికి ఉపయోగపడాం."అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవంలో పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# డిసెంబర్ నాటికి అన్ని ప్రభుత్వ సేవలూ ఆన్‌లైన్



(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటి వరకూ 24 లక్షల మందికి పైగా వాట్సప్ గవర్నెన్సు సేవలు ఎలా పొందాలో అవగాహన కల్పించామని చెప్పారు. కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేస్తున్న డ్రోన్ సిటీ ఫేజ్ 1 అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని... ఇప్పటికే ప్లాంట్లు నెలకొల్పేందుకు ముందుకొచ్చిన 8 కంపెనీలకు భూముల కేటాయింపు పూర్తయ్యిందని, మే నెల రెండో వారంలో ఇవన్నీ గ్రౌండ్ అవుతాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. డ్రోన్ సిటీ మాస్టర్ ప్లాన్ ఖరారయ్యిందని అధికారులు ఇచ్చిన వివరణ పై స్పందించిన సీఎం... ఈ ఏడాది జూలై నాటికి మొదటి దశ పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

**సీసీ కెమేరాలతో నేర నియంత్రణ చర్యలు :** దేశంలో మరే రాష్ట్రంలోనూ లేనంతగా ఆంధ్రప్రదేశ్‌లో సీసీ టీవీ కెమేరాల ఏర్పాటు, వాటి వినియోగం, పర్యవేక్షణ జరుగుతోందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీనివల్ల రాష్ట్రంలో నేరాల నియంత్రణ, నేరస్తులను గుర్తించడంతో పాటు... మిస్సింగ్ కేసుల ట్రేసింగ్, వాహనాల దొంగతనాల వంటి కేసులు వేగంగా కొలిక్కి వస్తున్నాయని చెప్పారు. అయితే సీసీ కెమేరాలు లేని ప్రాంతాల్లో ప్రైవేట్ వ్యక్తులు ఏర్పాటు చేసిన సీసీ కెమేరాల డేటాను కూడా ఇంటిగ్రేట్ చేయాలని, ప్రజల్లో దీనిపై అవగాహన కల్పించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. సీసీ కెమేరాలతో పాటు శాటిలైట్ డేటాను వినియోగించుకునేలా కార్యాచరణ చేపట్టాలని అధికారుకు సీఎం నిర్దేశించారు. శాటిలైట్ సమాచారాన్ని ఆర్టీజీఎస్ కు అనుసంధానించి వేగంగా చర్యలు చేపట్టేలా చూడాలన్నారు.

ఇటీవల తిరుమల-తిరుపతి సమీపంలో శేషాచల అటవీ ప్రాంతంలో మంటలు వ్యాపించిన ఘటనపై వేగంగా స్పందించే అవకాశం ఉండేదన్నారు. డీజిల్, పెట్రోలు సరఫరా పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తక్షణ చర్యలతో మళ్లీ సాధారణ స్థితికి నెలకొందని... అయితే సమస్య ఉత్పన్నం కాకముందే రియల్ టైమ్‌లో స్పందించేలా చర్యలు ఉండాలని సీఎం సూచించారు.

# పశ్చిమ బెంగాల్‌లో పోటెత్తిన ఓటర్లు

**కోల్‌కతా (జర్నలిస్ట్ ఫైల్) :** పశ్చిమ బెంగాల్‌లో ఓటేసేందుకు ఓటర్లు పోటెత్తారు. దీంతో రెండో విడతలో 91 శాతానికిపైగా పోలింగ్ నమోదైంది. కొన్నిచోట్ల చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మరికొన్ని చోట్ల ఇవిఎంలు మొరాయించాయి. పశ్చిమబెంగాల్‌లో 294 స్థానాలు ఉండగా మొదటి విడతలో 152 నియోజకవర్గాలకు ఏప్రిల్ 23న పోలింగ్ జరిగింది. ఇందులో 93 శాతం ఓటింగ్ నమోదైంది. బుధవారం రెండోవిడతలో 142 స్థానాలకు పోలింగ్ జరిగింది. ఈ విడతలో 1,448మంది అభ్యర్థులు బరిలో ఉండగా, 3.21 కోట్ల మంది ఓటర్లు వారి భవితవ్యాన్ని నిక్షిప్తం చేశారు. ఇందుకోసం 41వేలకు పైగా పోలింగ్ కేంద్రాలను ఇసి ఏర్పాటు చేసింది.



**బారులు తీరిన ఓటర్లు :** పోలింగ్ నేపథ్యంలో ఓటర్లు బుధవారం ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. భవానీపూర్ నియోజకవర్గంలో సిఎం మమతా బెనర్జీ తన ఓటు హక్కును వినియోగించున్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎమ్‌డి సలీం సామ్ థామస్ బాలికల పాఠశాలలో ఓటు వేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చెదురుమదురు ఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని చెప్పారు. పోలింగ్ బూత్‌ల వద్ద భారీ క్యూలైన్లు ఉన్నాయన్నారు. దీంతో ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉందని చెప్పారు. 'టిఎంసి ఎంపిలు మహువా మెయిత్రా, అభిషేక్ బెనర్జీ, బిజెపి నేత, నటుడు మిథున్ చక్రవర్తి, మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ సహా పలువురు ప్రముఖులు ఓటేశారు. రెండోవిడతలో పోటీ పడుతున్న కీలక అభ్యర్థుల్లో సిఎం మమతాబెనర్జీ, ప్రతిపక్ష నేత సువేందు అధికారి ఉన్నారు. భవానిపూర్ నియోజకవర్గంలో మమతపై సువేందు అధికారిని బిజెపి పోటీకి నిలిపింది. భాత్‌పాడా, రాణాఘాట్, కోల్‌కతా ఉత్తర్, కోల్‌కతా దక్షిణ్, రాశ్ బెహారీ, జాధవ్ పుర్, బాలీగంజ్ నియోజకవర్గాలు రెండో దశలో కీలకంగా ఉన్నాయి.

**పలుచోట్ల చెదురుమదురు ఘటనలు.. ఆస్తులు ధ్వంసం :** పోలింగ్ సందర్భంగా పలుచోట్ల చెదురుమదురు ఘటనలు చోటుచేసుకున్నాయి. హింస, ఆస్తుల ధ్వంసం వంటివి జరిగాయి. చాప్ర, శాంతిపూర్, మాల్తా భాంగర్ తదితర ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు జరిగినట్టు పోలీసులు ధ్రువీకరించారు. చాప్రాలో బూత్ నంబర్ 53లో బిజెపి ఏజెంట్ మోషారెఫ్ మీర్‌పై దాడి జరిగింది. అతడిని సమీప ఆస్పత్రికి తరలించారు. అధికార టిఎంసికి చెందిన దుండగులు తమ పోలింగ్ ఏజెంట్‌పై దాడి చేసినట్టు బిజెపి నేతలు ఆరోపించారు. మరోపక్క ఈ ఆరోపణలను టిఎంసి ఖండించింది.

**మొరాయించిన ఇవిఎంలు.. :** హౌవ్‌డా జిల్లా బల్లి ప్రాంతంలోని ఓ పోలింగ్ కేంద్రంలో ఇవిఎం మొరాయించింది. దీంతో అక్కడున్న వారి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి అది ఘర్షణకు దారితీసింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కేంద్ర రిజర్వ్ పోలీసు బలగాలు రంగంలోకి దిగాయి. ఘర్షణను అదుపు చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నాయి. ఓటింగ్ సందర్భంగా హుగ్లీ జిల్లాలోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత నెలకొంది. నకిలీ పోలింగ్ ఏజెంట్లను నియమించారన్న ఆరోపణలతో టిఎంసి, ఐఎస్ఎఫ్ మద్దతుదారుల మధ్య తీవ్ర ఘర్షణ చెలరేగింది. పోలీసులు జోక్యం చేసుకుని పలువురిని అదుపులోకి తీసుకున్నారు. పలు పోలింగ్ బూత్‌ల్లో ఓట్లు ట్యాంపరింగ్ జరిగినట్టు ఆరోపణలు వచ్చాయి. సిఎం మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ కంచుకోటైన డైమండ్ హార్బర్‌లోని ఫల్తా నియోజకవర్గంలో పలు పోలింగ్ బూత్‌లలో ఓట్లు ట్యాంపరింగ్ జరిగినట్టు ఆరోపణలు వచ్చాయి. ఫల్తా నియోజక వర్గంలోని పలు పోలింగ్ బూత్‌ల్లో కమలం గుర్తు కనిపించకుండా చేసి, ఓటేయకుండా అధికారులు అడ్డుకుంటున్నారని బిజెపి ఆరోపించింది.

**ఓటర్ల జాబితాలో అక్రమాలు : ఎమ్‌డి సలీం :** ఓటర్ల జాబితాలో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయని, నకిలీ గుర్తింపు కార్డులు జారీ అయ్యాయని బెంగాల్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎమ్‌డి సలీం తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఓటర్ల జాబితాలో మోసపూరితమైందని అన్నారు. "ఎక్కువ మంది ప్రజలు ఓటు వేయాలని కోరుకుంటున్నాం. గతంలో తొంభై శాతానికి పైగా ఓట్లు పోలయ్యేవి. అప్పట్లో మీడియా దీనిని భిన్నంగా చిత్రీకరించేది. ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడు ఓట్ల సంఖ్య పెరుగుతుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. ఎక్కడా పెద్ద స్థాయిలో హింసాత్మక సంఘటనలు జరగలేదని, నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తే సజావుగా జరుగుతాయని సలీం అభిప్రాయపడ్డారు. కొందరు పోలీసులు టిఎంసి విధేయులైన కారణంగా, వివిధ ఎన్నికలలో అంతరాయాలు సృష్టించారని, ఈసారి వారిని ఇసి ఎన్నికల విధులకు దూరంగా ఉంచిందని సలీం తెలిపారు.

# టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్



- **మంత్రి నారా లోకేష్ ను కలిసి అభినందనలు తెలిపిన పలువురు నేతలు**

**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్) : :** తెలుగుదేశం పార్టీలో మరో చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ కు పలువురు నేతలు అభినందనలు తెలిపారు. పార్టీ కేంద్ర కార్యాలయంలోని తన చాంబర్ లో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు మంత్రి నారా లోకేష్ ను కలిసి అభినందనలు తెలిపారు. టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యనిర్వాహక అధ్యక్షులుగా నారా లోకేష్ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా నేతలు ఆకాంక్షించారు. అంతకుముందు ఎంపీ, టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి నారా లోకేష్ సమక్షంలో కేక్ కట్ చేశారు. శ్రీకృష్ణదేవరాయలకు కేక్ తినిపించి మంత్రి నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# లోకేష్‌కు శుభాకాంక్షలు



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయంలోని ఆయన చాంబర్ లో మర్యాద కలుసుకుని శుభాకాంక్షలు తెలిపిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆ తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి.

# సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలన



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 30వ తేదీన సి.ఆర్.డి.ఏలో జరగనున్న కార్యక్రమానికి హాజరుకానున్న దృష్ట్యా బుధవారం జిల్లా కలెక్టర్ సి.ఎం సాయికాంత్ వర్మ ఏర్పాట్లను పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ తో కలిసి పరిశీలించారు. ఈ నెల 25వ తేదీన ముంబాయి వేదికగా "బిజినెస్ రిఫార్మర్" అవార్డును ముఖ్యమంత్రి అందుకున్న సంగతి తెలిసిందే. ఈ అవార్డును వ్యక్తిగత అవార్డుగా కాకుండా టీం అవార్డుగా భావిస్తూ తన ఔన్నత్యాన్ని తెలియజేయడమే కాకుండా క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డుల సిబ్బందితో సహా అందరి భాగస్వామ్యం ఉందని, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డుల సిబ్బంది నుండి రాష్ట్ర సచివాలయం ఉన్నత అధికారులైన ప్రధాన కార్యదర్శి, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు., రాష్ట్ర మంత్రులతో అవార్డు విశేషాలను పంచుకోనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఏర్పాట్లు తనిఖీ చేసి ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సి.ఆర్.డి.ఏ అదనపు కమిషనర్ లు భార్గవ తేజ, కొల్లాబత్తుల కార్తీక్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, గుంటూరు రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, తుళ్ళూరు తహసీల్దార్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు నష్ట పరిహారం

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి హజ్ యాత్రకు బయలుదేరిన 177 మంది యాత్రికులకు సకాలంలో లగేజీ చేరనందుకు సంబంధిత విమానయాన సంస్థ నుండి నష్టపరిహారం చెల్లించినట్లు రాష్ట్ర మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. గన్నవరం విమానాశ్రయం నుండి ఈ నెల 18 మరియు 19 తేదీలలో హజ్ యాత్రకు బయలుదేరిన వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని సౌకర్యాలు, యాత్ర విజయవంతం కోసం సహాయ సహకారాల ప్రణాళికను అమలు చేయడం జరిగిందని బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇందులో భాగంగా ఈనెల 19వ తేదీన 177 మంది హజ్ యాత్రికులు విజయవాడ గన్నవరం విమానాశ్రయం నుండి మదీనాకు వెళ్లడం జరిగిందన్నారు. అయితే వీరికి సంబంధించిన లగేజీ ని మదీనా లో దిగే సమయానికి సకాలంలో చేరవేయకపోవడం తో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. విషయం తెలిసిన వెంటనే జాప్యానికి చింతిస్తూ, సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే.రామ్మోహన్ నాయుడు, కేంద్ర మైనారిటీ మంత్రిత్వ శాఖ మంత్రి కిరణ్ రిజుజు తో పాటు కేంద్ర హజ్ కమిటీ దృష్టికి



తాను తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఈ విషయంపై సంబంధిత విమానయాన సంస్థపై చర్యలు కూడా తీసుకోవాలని తాను కోరడం జరిగిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ మంత్రిత్వ శాఖ తక్షణ స్పందనతో లగేజీ విషయంపై కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లడంతో జరిగిన నష్టానికి పరిహారంగా సంబంధిత విమానయాన సంస్థ హజ్ యాత్రికులకు పరిహారం విడుదల చేసిందన్నారు. ఒక్కొక్కరికి రూ.13800(150 యుఎస్ డాలర్లు ) ప్రకారం 177 మంది ప్రయాణికులకు కేంద్ర హజ్ కమిటీ ద్వారా వారి వారి బ్యాంకు ఖాతాలకు నష్టపరిహారం మొత్తాన్ని నేడు జమ చేయడం కూడా పూర్తి అయిందని మంత్రి ఫరూక్ తెలిపారు. మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి వెళ్లిన ప్రతి హజ్ యాత్రికునికి రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్ష ఆర్థిక సాయం అందిస్తుందని తెలిపారు. పవిత్ర హజ్ యాత్ర ను భక్తిశ్రద్ధలతో, విజయవంతంగా పూర్తి చేసి రావాలని, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమం కాంక్షిస్తూ మక్కాలో ప్రార్థనలు చేయాలని హజ్ యాత్రికులను మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కోరారు. ప్రయాణికుల సమస్యను వేగవంతంగా పరిష్కరించడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, కిరణ్ రిజుజు, కేంద్ర హజ్ కమిటీ సీఈవో షానవాజ్ లకు మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలిపారు. కాగా హజ్ యాత్రికుల సమస్యపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిష్కారం కోసం కృషి చేసిన రాష్ట్ర మైనారిటీ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, సీఈఓ గౌస్ పీర్, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు, తదితరులను మంత్రి ఫరూక్ అభినందించారు.

# లోకేశ్ నాయకత్వంలో పార్టీలో నూతనోత్తేజం

- **నూతన కార్యకవర్గానికి శుభాకాంక్షలు**
- **లోకేశ్ ను కలిసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** టీడీపీ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటుందని, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మంత్రి నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టడం ద్వారా టీడీపీకి నూతనోత్తేజం వచ్చిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. బుధవారం నారా లోకేశ్ ప్రమాణ స్వీకారం అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయంలోని ఆయన చాంబర్ లో కలిసి ఎమ్మెల్యే నసీర్ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు సంక్షోభాల సైతం గుండె ధైర్యంతో ఎదుర్కొని



పాదయాత్ర ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించిన గొప్ప నాయకుడు నారా లోకేశ్ అని కొనియాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో పరిశ్రమలు ఒక్కొక్కటిగా రాష్ట్రం నుంచి తరలిపోయాయని, ఈ క్రమంలో అధికారం చేపట్టిన వెంటనే యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో కలిసి లోకేశ్ కృషి చేశారని తెలిపారు. అందులో భాగంగా లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకురావడంలో యువ నేత లోకేశ్ సక్సెస్ అయ్యారని చెప్పారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టి ఉన్నత ప్రమాణాలతో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దారని అన్నారు. పార్టీకి కార్యకర్త అధినేత అనే సంకేతం ఇస్తూ కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా అండగా నిలుస్తున్నారని చెప్పారు. అలాంటి విజన్ ఉన్న నాయకుని ద్వారా తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతమవుతుందని ఎమ్మెల్యే నసీర్ చెప్పారు.

# యుపిలో గంగా ఎక్స్‌ప్రెస్‌వే ప్రారంభం

**హర్దోయ్ (జర్నలిస్ట్ ఫైల్) :** పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ బిజెపియే విజయం సాధిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని హర్దోరు జిల్లాలో రూ.36,230 కోట్లతో నిర్మించిన గంగా ఎక్స్‌ప్రెస్‌వేని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ బెంగాల్ రెండో దశ పోలింగ్‌లోనూ తొలి దశలో మాదిరిగానే ఓటర్లు పోటెత్తారని, ఇది ప్రజాస్వామ్య పండుగకు చిరస్మరణీయ రోజు అని ఆయన అన్నారు. 'ఇటీవలే బీహార్‌లో బిజెపి నేతృత్వ ఎన్‌డిఎ విజయం సాధించింది. నిన్న గుజరాత్ మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించాం. ఇక అసెంబ్లీ ఎన్నికల్లోనూ బిజెపి హ్యాట్రిక్ విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉంది' అని ఆయన అన్నారు. దేశాభివృద్ధికి మే 4న వెలువడే తీర్పు ఎంతో శక్తిని ఇస్తుందని ఆయన అన్నారు.



**594 కిమీ పొడవు.. :** గంగా ఎక్స్‌ప్రెస్‌వే 594 కిలోమీటర్ల పొడవు గల, ఆరు లేన్‌లు (ఎనిమిది లేన్‌ల వరకు విస్తరించగల) ఒక గ్రీన్‌ఫీల్డ్ హై-స్పీడ్ కారిడార్. ఈ ఎక్స్‌ప్రెస్‌వే 12 జిల్లాల గుండా పోతుంది. ప్రస్తుతం మీరుట్-ప్రయాగ్‌రాజ్‌ల మధ్య 10 నుంచి 12 గంటల ప్రయాణం ఉంటుంది. ఈ గంగా ఎక్స్‌ప్రెస్‌వేతో కేవలం ఆరుగంటలే పడుతుందని ప్రధాన మంత్రి కార్యాలయం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ముఖ్యంగా ఇది రైతులకు బాగా ఉపయోగకరంగా ఉండనుంది. రైతులు తాము పండించిన పంటను నేరుగా పట్టణాలకు, మార్కెట్లకు ఎగుమతి చేసుకునేలా ఈ ఎక్స్‌ప్రెస్‌వే ఉంది. దీంతో రైతుల పంటలకు సరైన ధరతో పాటు వారి ఆదాయాలు కూడా మెరుగుపడుతాయని, టూరిజం కూడా డెవలప్ అవుతుందని పీఎంఓ కార్యాలయం పేర్కొంది.

# 38 పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్ వైద్యుల నియామకం

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** జాతీయ ఆరోగ్య మిషన్(ఎన్‌హెచ్ఎం) కింద 38 పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్ వైద్యుల పోస్టులను వైద్య, ఆరోగ్య శాఖ భర్తీ చేసింది. బోధన, జిల్లా ఆసుపత్రులు, డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ కేర్ యూనిట్ల అవసరాల కోసం జాతీయ ఆరోగ్య మిషన్ కింద ఒప్పంద(అవుట్ సోర్సింగ్) విధానంలో భర్తీచేసేందుకు వైద్య ఆరోగ్య శాఖకు చెందిన నియామక సంస్థ నోటిఫికేషన్ జారీచేసింది. వాక్-ఇన్ ఇంటర్వ్యూలకు 88 మంది హాజరయ్యారు. వీరిలో 38 మందిని ఎంపికచేశారు. వీరికి త్వరలో వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు పోస్టింగులు ఇవ్వనున్నారు. వీరికి నెలకు రూ.1,10,000 వేతనాన్ని ఇస్తారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేసే వారి నెల వేతనం రూ.1.40 లక్షలు.

# హైకోర్టు ఏజీపీల గౌరవ వేతనం 25 శాతం పెంపు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం హైకోర్టులో పనిచేస్తున్న ఏజీపీల ( అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్లు) గౌరవ వేతనాన్ని 25 శాతం పెంచుతూ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అమరావతిలో బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

లిహైకోర్టు ఏజీపీలకు ప్రస్తుతం ఇస్తున్న వేతనం మొత్తం రూ.44,000నుండి రూ.55,000 కులి లిపెంచుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. వీరితోపాటు జిల్లా కోర్టుల్లో పనిచేస్తున్న జీపీలు, ఏజీపీలకు కూడా వేతనాన్ని పెంచేందుకు ప్రతిపాదనలు పంపవలసిందిగా సియం ఆదేశించినట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు.రాష్ట్రంలో 86 మంది దాకా ఏజీపీలు ఉన్నారని, వారి గౌరవ వేతనం పెంపుతో ప్రభుత్వం పై సంవత్సరానికి రూ. 1,13,52,000/- అదనపు భారం పడుతుందని మంత్రి తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నాలా ఆఫీసర్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ పెంపుదల చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి ఫరూక్ ధన్యవాదాలు తెలిపారు. గౌరవ వేతనం పెంపుదలకు కృషి చేసిన న్యాయ శాఖ కార్యదర్శి ప్రతిభా దేవి ని అభినందిస్తూ జిల్లా కోర్టుల్లో జీపీలు, ఏజీపీలకు కూడా గౌరవ వేతనం పెంపుదలను వర్తింప చేయడానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు.

# బెంగళూరులో పెను విషాదం



**బెంగళూరు:** కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరులో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ గోడ కూలి ఏడుగురు మృతి చెందారు. మరో ఏడుగురు గాయపడ్డారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. పట్టణంలో శివాజీనగర్‌లో బౌరింగ్ అండ్ లేడీ కర్జన్ ఆసుపత్రి ప్రాంతంలో బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో కొందరు గోడ దగ్గర తలదాచుకున్నారు. ఈ క్రమంలో ఒక్కసారిగా ప్రహరీ గోడ కూలడంతో ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. బాధితులంతా వీధివ్యాపారులు, వారు కుటుంబ సభ్యులని పోలీసులు వెల్లడించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న సహాయక బృందాలు స్థానికులతో కలిసి మృతదేహాలను శిథిలాల నుంచి వెలికి తీశాయి. ఘటనా స్థలాన్ని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, నగర పోలీస్ కమిషనర్ తదితరులు సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. అలాగే, పట్టణంలోని బన్నేరఘట్ట రోడ్డులో రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో ఒక వ్యక్తి కరెంట్ షాక్‌తో మృతి చెందారు. మృతున్ని జెడి మరా స్లమ్ ప్రాంతానికి చెందిన 35 ఏళ్ల రఘుగా గుర్తించారు. బుధవారం బెంగళూరులో అకాల వర్షం బీభత్సం సృష్టించింది. వర్షంతో పాటు భారీ ఈదురు గాలుల ధాటికి పలుచోట్ల చెట్లు విరిగి పడి హోర్డింగ్‌లు నేలకూలాయి.

### వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా

# కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

**: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




నారాయణఖేడ్ ఏప్రిల్ 29(జర్నలిస్ట్ ఫైల్) : వేసవి సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా: కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రతి నివాస ప్రాంతానికి నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని అన్నారు.మంగళవారం నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని మండలాల ఎంపీడీవోలు, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్, విద్యుత్, తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంచినీటి సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, శానిటేషన్, సాదా బైనామాలు, భూభారతి దరఖాస్తుల పరిష్కారం వంటి అంశాలపై వివరంగా చర్చించారు.మండలాల వారీగా గ్రామాలలో నీటి సరఫరా పరిస్థితి, అందుబాటులో ఉన్న నీటి వనరులు, మరమ్మతులు అవసరమైన పనులపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత వేసవిలో సమస్యలు ఎదురైన ప్రాంతాలను గుర్తించి, ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. చుక్క నీరు కూడా వృథా కాకుండా సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే ముందుగానే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి, యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని సూచించారు. అలాగే అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా అమలు కావాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ పరిధి స్పష్టంగా తెలిసేలా ప్రతి గ్రామ పంచాయతీకి సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని ఎ ం వ్ డ్ ఎ్ ల క్ ు



సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ పనులు త్వరగా పూర్తి చేసేలా చూడాలని, బిల్లులు ఆలస్యం లేకుండా వెంటవెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులకు ఆదేశించారు.సాదా బైనామాలు, భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని రెవిన్యూ అధికారులకు సూచించారు.విద్యుత్ శాఖకు సంబంధించి లో వోల్టేజ్, ట్రాన్స్ఫార్మర్లు, లైన్ల మరమ్మత్తులు వంటి సమస్యలను 15 రోజుల్లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీఓలు, విద్యుత్, హౌసింగ్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణలో

# నిర్లక్ష్యంపై కలెక్టర్ ఆగ్రహం

**ఐకేపీ ఏపీఎంకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశం**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (జర్నలిస్ట్ ఫైల్) : ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యంపై కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.విధుల పట్ల అలసత్వం వహించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ,భీంగల్ మండల ఐకేపీ ఏపీఎంకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు.భీంగల్ మండలం పల్లికొండ,భీంగల్ గ్రామాలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా పల్లికొండ కొనుగోలు కేంద్రం నిర్వహణలో లోటుపాట్లు నెలకొని ఉండడాన్ని కలెక్టర్ గమనించారు.రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయకపోవడం,రిజిస్టర్ అందుబాటులో లేకపోవడం వంటి లోపాలను గుర్తించిన కలెక్టర్ కేంద్రం నిర్వాహకులపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు.నిర్వహణ తీరు ఇలాగే ఉంటే కమీషన్ నిలిపివేస్తామని,వచ్చే సీజన్ నుండి సెంటర్ ను కేటాయించబోమని హెచ్చరించారు.కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ,పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడం లేదని ఏపీఎం కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు.రైతుల ప్రయోజనాలతో ముడిపడిన అంశాలలో విధుల పట్ల నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు.రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తెచ్చిన రైతులను పలుకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.మాయిశ్చర్ యంత్రం ద్వారా తేమ శాతాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.ధాన్యం బస్తాలను తూకం వేస్తున్న వేయింగ్ మిషన్ పనితీరును నిశిత పరిశీలన జరిపారు.తరుగు,కోత వంటివి లేకుండా,రైతులు ఏ దశలోనూ నష్టపోకుండా పక్కాగా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు.17శాతానికి లోబడి తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం జరిపించి,మిల్లులకు తరలించాలని సూచించారు.వెదర్ యాప్ ఆధారంగా వాతావరణ పరిస్థితుల గురించి ముందస్తుగానే రైతులకు వివరాలు తెలియజేస్తూ వారిని అప్రమత్తం చేయాలన్నారు.ట్రక్ షీట్లను వెంటదివెంట తెప్పించుకుంటూ,ట్యాబ్ ఎంట్రీలను వేగంగా జరిపించాలని,తద్వారా సకాలంలో రైతుల ఖాతాలలో బిల్లులు జమ అవుతాయని అన్నారు.తహసిల్దార్లు,వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ,నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి,సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్,డీసీఓ శ్రీనివాస్,స్థానిక అధికారులు ఉన్నారు.

## మంత్రి సీతక్క పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి,నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క బుధవారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో మంత్రి పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం పరిశీలించారు.జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ఇంచార్జి మంత్రి పాల్గొననుండగా,కలెక్టర్ ఆడిటోరియంను సందర్శించారు.ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి,అధికారులకు సూచనలు చేశారు.ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట ఇంచార్జి అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్,డీఆర్డీఏ సాయన్న,ఆర్డీఓ రాజేంద్ర కుమార్,డీడబ్ల్యూఓ పద్మ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష

## లాటరీ విధానం ద్వారా డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారుల ఎంపిక



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (జర్నలిస్ట్ ఫైల్) : ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల పురోగతిపై కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం సుదీర్ఘ సమీక్ష జరిపారు.ఇందిరమ్మ పథకం కింద మంజూరు చేసిన ఇళ్ళను లబ్దిదారులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు.ఈ విషయంలో నిర్లక్ష్యానికి తావు కల్పిస్తే ఉపేక్షించబోమని,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల పురోగతి,డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపు తదితర అంశాలపై అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్,సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ తదితరులతో కలిసి మున్సిపల్ కమిషనర్లు,ఆయా మండలాల ఎంపీడీఓలు,తహసిల్దార్లు,హౌసింగ్ ఏ.ఈలతో సుదీర్ఘ సమీక్ష జరిపారు.ఒక్కో మండలం వారీగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని,వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి,ఎన్ని ఇండ్లు ఏ దశలో నిర్మాణంలో ఉన్నాయి,ఇప్పటివరకు గ్రౌండింగ్ జరగని ఇళ్లకు సంబంధించి లబ్దిదారులచే పనులు ప్రారంభించేలా చేపట్టిన చర్యలు ఏమిటి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఇళ్ల నిర్మాణాలలో వెనుకంజలో ఉన్న మండలాల అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మొదటి విడతలో ఆయా నియోజకవర్గాలకు కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు పూర్తి స్థాయిలో గ్రౌండింగ్ జరగాల్సిందేనని స్పష్టం చేశారు.ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ముందుకురాని వారి మంజూరీలను రద్దు చేసిన చోట,వారి స్థానంలో అర్హులైన కొత్త వారిని లబ్దిదారులుగా ఎంపిక చేయాలని ఆదేశించారు.ఈ ప్రక్రియ వారం రోజుల్లోపు పూర్తి చేయాలని గడువు విధించారు.ఇందిరమ్మ కమిటీలను సంప్రదించి ఆసక్తి కలిగిన అర్హులను గుర్తించాలన్నారు.క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని అన్నారు. రెండు పడక గదుల ఇళ్ళ స్థితిగతులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ తక్షణమే సమగ్ర నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఇప్పటికే నిర్మాణాలు పూర్తైన చోట డబుల్ బెడ్ రూమ్ కేటాయింపు కోసం లాటరీ విధానం ద్వారా లబ్దిదారులను ఖరారు చేయాలని,వీడియోగ్రఫీ మధ్యన జిల్లా అధికారుల సమక్షంలో పారదర్శకంగా ఈ ప్రక్రియ నిర్వహించాలని సూచించారు.కాలమ్స్ దశ వరకు నిర్మాణాలు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళకు కూడా లబ్దిదారులను లాటరీ ద్వారా ఖరారు చేసి,ప్రజాప్రతినిధులతో పంపిణీ చేయిన్చాలన్నారు.కాగా ఇదివరకు నివేశన స్థలాలు పంపిణీ చేసి,ప్రొసీడింగ్ లు అందించిన వారికి ఎక్కడైనా పట్టాలు ఇవ్వకపోతే తక్షణమే పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలకు పలుచోట్ల అటవీ సంబంధిత సమస్యలు నెలకొని ఉన్నాయని,వాటిని క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని తహసిల్దార్లకు మార్గనిర్దేశం చేశారు.ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ నుండి నల్ల మట్టి,చెరువుల నుండి పూడిక మట్టిని వ్యవసాయ అవసరాల కోసం రైతులు ఉచితంగా తరలించుకునేలా అనుమతించాలని తహసిల్దార్లకు సూచించారు.అయితే జిల్లా వరకే తరలించాల్సి ఉంటుందని,ఒకే మార్గంలో వందల కొద్దీ వాహనాలు రాకపోకలు సాగించకుండా నియంత్రించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ పక్కాగా పర్యవేక్షణ జరపాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఎంపీడీఓలు,తహసిల్దార్లను ఆదేశించారు.సమీక్షా సమావేశంలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్,హౌసింగ్ పీ.డీ గంగాధర్,ఏ.ఈ నివర్తి తదితరులు పాల్గొన్నారు.



# అందరూ స్వశక్తితో ఎదగాలి

**-కష్టపడి పనిచేస్తేనే ఫలితం దక్కుతుంది -కుందనపల్లి కిన్నెర కృష్ణ**



గజ్వేల్, ఏప్రిల్ 29 (జర్నలిస్ట్ ఫైల్) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి ఒకటో వార్డులోని కప్ప మల్లేష్ నవనీత ల నూతన గృహ ప్రవేశ మహోత్సవానికి కోట్యల గ్రామ రెండో వార్డు మెంబర్ కుందనపల్లి కిన్నెర కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ కష్టపడి పని చేయాలని స్వశక్తితో ఎదగాలని అందరూ కష్టపడి పని చేయాలని సూచించారు. కొత్త ఇంట్లోకి అడుగుపెడుతున్న గృహ యజమానులకు, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన గృహం ఆ కుటుంబానికి ఆయురారోగ్యాలను, అష్టైశ్వర్యాలను చేకూర్చాలని, అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం నవీన్ కుమార్, మాదారం మహేష్, యువన్, బంధుమిత్రులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## "ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్"

## శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



రంగ రెడ్డి, ఏప్రిల్ 29 (జర్నలిస్ట్ ఫైల్) : మనందరం కలిస్తేనే ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సాధ్యమవుతుంది.తమ గ్రామాలను కూడా ఫ్యూచర్ సిటీలో కలపాలని కొంతమంది నా దగ్గరకు వచ్చి విజ్ఞప్తి చేశారు.గ్రామసభలు నిర్వహించి తీర్మానం చేయించి ఆ గ్రామాలను వారి కోరిక మేరకు కమిషనరేట్ పరిధిలోకి తీసుకువచ్చేలా చూడాలని స్థానిక నాయకులను ఆదేశిస్తున్నా.భారత్ ఫ్యూచర్ సిటీని అద్భుతమైన నగరంగా అభివృద్ధి చేసుకుందాం.సింగపూర్,టోక్యో,న్యూయార్క్ లా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.త్వరలోనే జూన్ 2లోగా ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ప్రారంభించుకుందాం.ఇక నుంచి ఇక్కడి నుంచే సమీక్షలు నిర్వహించి పెట్టుబడులను ఆహ్వానిద్దాం ఆనాడు ఔటర్ రింగురోడ్డు నిర్మించేటప్పుడు ఇది అయ్యేది కాదని చాలామంది అనుకున్నారు.160.500 కి.మీ ఔటర్ రింగు రోడ్డు దేశంలో ఏ నగరానికి లేదు.ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో భాగంగా నష్టపోతున్న రైతులనుప్రభుత్వం ఆదుకుంటుంది.మా ప్రభుత్వం ఎవరికీ నష్టం కలగనీయదు మీ సమస్య పరిష్కారానికి మా మంత్రి శ్రీధర్ బాబు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు.పేదల పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని అధికారులకు సూచిస్తున్నా మీరు సహకరిస్తే దేశంలోనే కాదు..ప్రపంచంలోనే అద్భుతమైన నగర నిర్మాణానికి వేగంగా అడుగులు పడతాయి.ప్రపంచంలో ఏ దేశానికి చెందిన వారైనా ఇక్కడకు వచ్చి పెట్టుబడులు పెట్టేలా ఫ్యూచర్ సిటీని తీరిదిద్దుతాం.దేశంలో ఏడు బుల్లెట్ ట్రైన్స్ మంజూరు చేస్తే మూడు బుల్లెట్ ట్రైన్స్ మన రాష్ట్రానికే వచ్చాయి.బెంగుళూరు-హైదరాబాద్,శంషాబాద్-పూనే,శంషాబాద్-అమరావతి-చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్ కు మార్గం సుగమమైంది.రంగారెడ్డి జిల్లాలో అద్భుతం జరగబోతుంది.అందరూ సహకరిస్తేనే అభివృద్ధి ఆ అద్భుతం ఆవిష్కృతమవుతుంది.నాపై నమ్మకం ఉంచండి..మీ సమస్యలను పరిష్కరించే బాధ్యత నాది..మేం అభివృద్ధి చేస్తామంటే కొందరు ఏడుపులు మొదలు పెట్టారు.మీరు ఏడుస్తూనే ఉండండి..



మేం అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళతాం.రాక్షసుల కుల గురువు శుక్రాచార్యుడు.దేవతలు యజ్ఞాలు చేస్తుంటే శుక్రాచార్యుడు మారీచుడు, సుబాహుడును పంపి భగ్నం చేయాలని ప్రయత్నించే వారు రాష్ట్రంలో కూడా ఫామ్ హౌస్ లో ఉన్న శుక్రాచార్యుడు మన అభివృద్ధి యజ్ఞాన్ని భగ్నం చేసేందుకు మారీచుడు,సునాహుడిని పంపాడు రెండు వేసి మాట్లాడే వాళ్ల మాటలను సీరియస్ గా తీసుకోవాల్సిన పనిలేదు.అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో భాగంగానే ఇవాళ ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ కు శంకుస్థాపన చేసుకున్నాం.ఈ వేదికగా మావోయిస్టులకు పిలుపునిస్తున్నా...ఇంకా ఎవరైనా మావోయిస్టులు అడవుల్లో మిగిలిపోతే వచ్చి జనజీవన స్రవంతిలో కలవండి.మీ ఆరోగ్యం, మీకు భరోసా కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది.

# పెట్రోల్, డీజిల్ సరఫరా లో అంతరాయం



ఖమ్మం, ఏప్రిల్ 29 (జర్నలిస్ట్ ఫైల్) : పెట్రోల్ దొరుకుతుందో లేదో అని లెక్కకు మించి ఇష్టానుసారంగా వాహనదారులు పెట్రోల్ కొట్టించుకోవడంతో పెట్రోల్ కొరత ఏర్పడడానికి ఒక ప్రధాన కారణంగా చెప్పవచ్చు పెట్రోల్ ధరలు సైతం పెరుగుతాయని పుకార్లు రావడంతో జనాలు నువ్వు కట్టడంతో ఈ సమస్య మరింత జటిలమవుతుంది. వాహనదారులు పోటీ పడటంతో పెట్రోల్ చిన్న చిన్న వాహనదారులకు లభ్యం కావడం లేదు వేసవికాలం దృశ్యా విన్నకుండటంతో ఈ సమస్య ఉత్పన్నమైంది. కొన్ని పెట్రోల్ బంకులు నిరంతరం సరఫరా చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి అందరు ప్రజలకు సేవలు అందించారు. ముఖ్యంగా కాలేజీ వెళ్లే విద్యార్థులకు పెట్రోల్ కొరత వల్ల ఇబ్బందులు ఏర్పడ్డాయి. వ్యవసాయ పనులు నిర్వహించే రైతులు సైతం ఇబ్బందులకు గురి అయ్యారు పంట పొలాలకు మోటర్ డీజిల్ వారు మా పనులను వదులుకొని లైన్లలో నిలబడి గంటల కొద్ది సమయ...

## 2002--2025 డేటా సమన్వయంతో

## ఎస్ఐఆర్ మ్యాపింగ్ పనులను ఖచ్చితంగా పూర్తి చేయాలి

**: సీఈఓ కార్యాలయం ఎస్‌డీసీ శ్రీరామ్ ప్రసాద్**

**- ఎస్‌డీసీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ పనుల సమీక్ష**




ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : 2002--2025 డేటా సమన్వయంతో ఎస్ఐఆర్ మ్యాపింగ్ పనులను ఖచ్చితంగా పూర్తి చేయాలని హైదరాబాద్ సీఈఓ కార్యాలయం ఎస్‌డీసీ శ్రీ రామ్ ప్రసాద్ తెలిపారు. హైదరాబాద్ సీఈఓ కార్యాలయం ఎస్‌డీసీ శ్రీ రామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మంలో 2002 నుండి 2025 వరకు ఎస్ఐఆర్ మ్యాపింగ్ పనుల డేటా సమన్వయం పై మంగళవారం కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సమీక్షించారు.ఎస్‌డీసీ శ్రీ రామ్ ప్రసాద్ మాట్లాడుతూ 2002 నుండి 2025 వరకు ఉన్న రికార్డులను సమగ్రంగా సమన్వయం చేసి ఎస్ఐఆర్ మ్యాపింగ్ పనులను ఖచ్చితత్వంతో, సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి దశలో డేటా నాణ్యతను నిర్ధారిస్తూ ఎటువంటి పొరపాట్లు లేకుండా పనులు నిర్వహించాలని సూచించారు.అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, బిఎల్‌ఓలు, సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అవసరమైన వివరాలను సకాలంలో అప్‌డేట్ చేస్తూ, పనుల్లో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎస్‌డీసీ (ఐపిటి రైల్వేస్) ఖమ్మం, ఎం.ఏ. రాజు సూపరింటెండెంట్ (ఎలక్షన్స్), అన్సారీ, నాయబ్ తహసీల్దార్ (ఎలక్షన్స్), ఖమ్మం (112), పాలేర్ (113) అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన బూత్ లెవల్ ఆఫీసర్లు (బిఎల్‌ఓస్), బిఎల్‌ఓ సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దురిశెట్టి అనుదీప్ కి ఘన సన్మానం



ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా సేవలందించిన దురిశెట్టి అనుదీప్ బదిలీ నేపథ్యంలో మంగళవారం ఐడీఓసీ లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను ట్రెసా జిల్లా కార్యవర్గ సభ్యులు సన్మానించారు.జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కన్నేటి ప్రసాద్, మిరియాల క్రాంతి తదితరులు పాల్గొని అనుదీప్‌కు శాలువా కప్పి, జ్ఞాపిక అందజేశారు. జిల్లాలో ఆయన చేసిన సేవలను ప్రశంసిస్తూ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఆయన చూపిన కృషిని కొనియాడారు.ఈ సందర్భంగా మాట్లాడిన వారు అనుదీప్ నాయకత్వంలో జిల్లా పరిపాలనకు కొత్త దిశ లభించిందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చొరవ తీసుకున్నారని, పారదర్శక పరిపాలన అందించారని అన్నారు.



అనుదీప్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పనిచేసిన అనుభవం ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు. అధికారుల సహకారం, ప్రజల మద్దతుతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగలిగానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రెసా సభ్యులు, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు భద్రత పై అవగాహన కార్యక్రమం



ఖమ్మం,ఏప్రిల్ 29 (జర్నలిస్ట్ ఫైల్) : దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్, బీటెక్, ఎంబీఏ)లో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ మహిళా భద్రత విభాగం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం షీ టీం ఎస్సై జ్యోతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు తమ వయస్సుకు తగిన విధంగా ప్రవర్తిస్తూ, ప్రస్తుత చట్టాలకు అనుగుణంగా మెలగాలని సూచించారు. క్రమశిక్షణతో కూడిన జీవన విధానం భవిష్యత్తు విజయానికి కీలకమని ఆమె తెలిపారు.కానిస్టేబుల్ సుధారాణి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో చట్టాలు కఠినంగా అమలవుతున్న నేపథ్యంలో విద్యార్థులు అపరిచిత వ్యక్తులతో, పరిసరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా హెల్ప్‌లైన్ కేంద్రాలకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా కానిస్టేబుల్ భాస్కర్, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్ విద్యార్థులతో మమేకమై, చట్ట పరిధిలో ఏది సరికాదు, ఏది సరైనది అనే అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. కళాశాల అధిపతి డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో చట్టాల పట్ల అవగాహనతో పాటు మంచి ప్రవర్తనను అలవరచుకోవడం ప్రతి విద్యార్థి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థి దశలో అలవాటు చేసుకునే క్రమశిక్షణ, సమయపాలన, నైతిక విలువలు వారి భవిష్యత్తును నిర్మిస్తాయని తెలిపారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద సమస్యలకు దారితీసే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సమాజానికి ఉపయోగపడే బాధ్యతగల పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, అకాడమిక్ ఇన్‌చార్జ్ చైతన్య, ఎన్‌సీసీ కేర్‌టేకర్, ఏవో చిరంజీవి, విభాగాధిపతులు ప్రవీణ్ కుమార్, మానస, సద్దాఫ్, శ్రీను, రవి కుమార్, శ్రీనివాస్, విజయ భవాని బోధనేతర సిబ్బంది ప్రసన్నలక్ష్మీ, రేహమతి, రామయ్య , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన



○ మంత్రి నారా లోకేష్ చొరవతో లలిత గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ రూ.80 లక్షల సీఎస్ఆర్ నిధులతో కమ్యూనిటీ హాలు నిర్మాణం

**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్) :** మంగళగిరి మండలం చినకాకానిలో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రివర్యులు, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ చొరవతో, లలిత గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ వారి సీఎస్ఆర్ నిధులు రూ. 80 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది.

గ్రామ అభివృద్ధికి మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ హాల్ నిర్మాణం పూర్తయితే సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు,వివాహాది శుభకార్యములకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గుమ్మ హరిబాబు, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కుక్కమల్ల శ్రీనివాసరావు, పొన్నెకంటి సాంబశివరావు, కొప్పాకల ఓంకార్, మల్లవరపు కోటేశ్వరరావు, మల్లవరపు ఎజ్రా, యోబు, పలగాని గంగాధర్ రావు, గండికోట శివశంకర్, గడ్డిపాటి గౌతం కుమార్, ఆరాధ్యుల నాగేశ్వరరావు, రామినేని చంద్రశేఖరరావు, సూరెడ్డి వెంకటేశ్వరరావు, మర్రి శ్రీనివాసరావు, బైయనబోయిన శ్రీనివాసరావు, పంచమర్తి దుర్గారావు, బొర్రా ధన కోటేశ్వరరావు, గడ్డిపాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు ఎస్ఐ హరికృష్ణ సూచనలు



○ విద్యార్థులకు, తల్లి తండ్రులకు సూచనలు

**కాకుమాను (జర్నలిస్ట్ ఫైల్):** నేడు పదవ తరగతి ఫలితాలు విడుదల అవునున్న నేపథ్యంలో విద్యార్థులకు మరియు కుటుంబ సభ్యులకు కాకుమాను ఎస్ ఐ హరికృష్ణ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ విజయాలు, అపజయాలు అనేవి ప్రతి ఒక్కరి జీవితంలో సహజం అని తెలిపారు. ప్రస్తుతం శాశ్వతం కాదని ప్రతి ఒక్కరికి భవిష్యత్ ఎంతో ఉందన్నారు. పదవ తరగతి మార్కులు తక్కువ వచ్చిన,ఫెయిల్ అయిన విద్యార్థులు అధైర్య పడవద్దన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థుల పట్ల కుటుంబ సభ్యులు ధైర్యం చెబుతూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇటువంటి సమయంలో విద్యార్థులను అవహేళన చేసిన లేక తిట్టినా వారు ఒత్తిడికి గురవుతారన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులను ఎవరు కూడా నొప్పించే విధంగా మాట్లాడవద్దని సూచించారు. అపజయం వెనుక విజయం దాగుంటుందని విద్యార్థులు వారి తల్లి తండ్రులు తెలుసుకోవాలన్నారు. జీవితం అమూల్యమైనది ఎవరు కూడా పాడు చేసుకోవద్దని సూచించారు. ఫెయిల్ అయిన విద్యార్థులు మరల కష్టపడి పరీక్షలు వ్రాసి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తారని తెలిపారు. విద్యార్థుల కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోని తదుపరి జరగబోయే సప్లిమెంటరీ పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధమయ్యేలా ప్రోత్సాహంచాలని సూచించారు.

# ప్రతి ప్రాంతంలో అభివృద్ధి వేగవంతం : ఎమ్మెల్యే నసీర్

○ ఆర్థిక సంఘ నిధులతో డ్రెయిన్ల నిర్మాణం

○ మౌలిక వసతులకు కల్పనకు అధిక ప్రాధాన్యం

○ గత వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

○ సీతానగర్ లో రూ.2 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** గుంటూరు నగరంలో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి వేగవంతం చేస్తున్నామని, ప్రధాన రహదారులను సైతం తీర్చిదిద్దుతున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. బుధవారం స్థానిక సీతానగర్ లో 15వ ఆర్థిక సంఘ నిధులు రూ. 2 కోట్లతో డ్రెయిన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అంతర్గత రహదారులు, డ్రెయిన్ల నిర్మాణంతోపాటు మెయిన్ ప్రాంతాల్లోనూ అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. మణిపురం బ్రిడ్జి నుంచి మారుతీ షోరూమ్ వరకు డ్రెయిన్ నిర్మాణం చేపట్టామని చెప్పారు. రైల్వే అధికారులు నెహ్రూనగర్ నుంచి మోతీలాల్ నగర్ మీదుగా రామిరెడ్డి తోట వరకు చేపట్టిన డ్రెయిన్ ఇక్కడ కలుస్తుందని అన్నారు. గత పదేళ్లుగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధికి దూరమైన అన్ని ప్రాంతాలను ప్రగతి పథంలోకి తీసుకెళుతున్నామని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో అక్కడక్కడా ఇబ్బందులు వచ్చినా తాత్కాలికమేనని స్పష్టం చేశారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. ఇటు అభివృద్ధితోపాటు సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు అందిస్తున్నామని తెలిపారు. యువత భవిత కోసం రాష్ట్రంలో లక్షల కోట్ల రూపాయలతో పెట్టుబడులు తీసుకొస్తున్నామని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలను ఎల్లప్పుడూ తాము అందుబాటులో ఉంటామన్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వార లభించే సహాయం మానవతకు అద్దం పడుతుంది



○ నల్లూరి అనీల్ వైద్యానికి సి ఎమ్ రిలీఫ్ ఫండ్

**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** మానవత్వమే మహోన్నతమై ముఖ్యమంత్రి సహాయనిధి నుండి అందుతున్న ఆర్థిక చేయూత అనారోగ్య బాదితుడి కుటుంబానికి లభిస్తున్న గొప్ప బరోస అని, పట్టణ టిడిపి అధ్యక్షులు మహ్మద్ కుద్దూస్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు, బాదితుడి తరపున ధన్యవాదాలు తెలిపారు. పట్టణానికి చెందిన నల్లూరి అనిల్ వైద్య సేవల కోసం, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ , మాజీ మంత్రివర్యులు , ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చొరవతో, ప్రత్యేక సహకారంగా, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 3,49,269/- మంజూరైంది. ఈ ఆర్థిక సహాయాన్ని, బుధవారం పార్టీ కార్యాలయంలో నగదు చెక్కును పట్టణ టిడిపి అధ్యక్షులు కుద్దూస్, లబ్ధిదారుడు అనీల్ కు అందజేశారు. ఈసందర్భంగా కుద్దూస్ మాట్లాడుతుఆపద సమయంలో ఆదుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్టీ విధానాల సారధిగా ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ల, ప్రోత్సాహం మరువలేనిదన్నారు. అదేవిధంగా అనీల్ కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రంలో మల్లవరపు విజయ్,సయ్యద్ షావుల్,కనికరం యోగేష్,కన్నయ్య, ముళ్ళపూడి వెంకట్,సిల్వర్ జిలానీ, భాగ్యరాజు, రాజా తదితరులు పాల్గొన్నారు.

## గుత్తికొండ ప్రమాణ స్వీకారోత్సవ ర్యాలీ



**మంగళగిరి(జర్నలిస్ట్ ఫైల్):** నూతనంగా తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులుగా నియమితులైన గుత్తికొండ ధనుంజయరావు బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగే ప్రమాణ స్వీకార మహోత్సవానికి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. పాత మంగళగిరి శ్రీ సీతారామ కోవెలలో శ్రీ స్వామి వార్లకు గుత్తికొండ ధనుంజయరావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోవెల వద్ద నుంచి పట్టణ టీడీపీ బీసీ సెల్ ఆధ్వర్యంలో బైకులతో ర్యాలీగా బయలుదేరారు. ర్యాలీ సీతారామ కోవెల వద్ద నుండి ప్రారంభమై హుస్సేన్ కట్ట, కూరగాయల మార్కెట్, మిద్దె సెంటర్, తెనాలి రోడ్డు, రాజీవ్ సెంటర్ మీదుగా బైపాస్ రోడ్డు వైపు నుంచి ఆంజనేయ కాలనీలోని స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వరకు చేరుకుంది. కాలనీలోని ఎన్టీఆర్ విగ్రహానికి గుత్తికొండ, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ టీడీపీ కేంద్ర కార్యాలయం కు సాగింది. డీజే బాక్సుల సౌండ్స్, భారీ మందు గుండు సామాగ్రి కాల్పుల మధ్య ర్యాలీ సాగింది. పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, పట్టణ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్, నాయకులు జొన్నాదులు బాలకృష్ణ, పిల్లెళ్ళ గంగాధర్, పోట్లబత్తుని లక్ష్మణరావు, షేక్ రియాజ్, మున్నంగి శివ శేషగిరిరావు, షేక్ సుభాని, కౌతరపు శ్రీను, తన్నీరు కృష్ణబాబు, కారంపూడి అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

## రాయితీతో పన్ను చెల్లింపుకు ఒక్క రోజే గడువు



○ గురువారం అర్ధరాత్రి 11 గంటల వరకు క్యాష్ కౌంటర్లు అందుబాటులో...కమిషనర్ మయూర్ అశోక్

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2026-27) సంబందించిన ఆస్తి పన్నును ముందస్తుగా చెల్లించి పన్నుపై 5 శాతం, బకాయిల వడ్డీపై 50 శాతం రాయితీ పొందేందుకు గురువారం ఒక్క రోజే గడువు ఉందని, నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కె. మయూర్ అశోక్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్నును ముందస్తుగా ఏక మొత్తంగా చెల్లించే వారికి ప్రకటించిన 5 శాతం రాయితీని నగర ప్రజలు విస్తృతంగా వినియోగించుకుంటున్నారని, బుధవారం ఎల్వీఆర్ అండ్ క్లబ్ రూ. 15,25,000ల చెక్ ని డిప్యూటీ కమిషనర్ కి అందించారు. రాయితీ లోఒక్కరోజే గడువు ఉందన్నారు. ఇప్పటికే రాయితీతో రూ. 63.59కోట్లు చెల్లించారని, ఆస్తిపన్ను, ఖాళీ స్థలాల పన్నుబకాయిలను ఒకేసారి ఏక మొత్తంగా చెల్లిస్తే వారికి వడ్డీపై 50 శాతం రాయితీని కూడా పొందవచ్చని తెలిపారు. నగరంలోని ఆస్తి, ఖాళీ స్థల పన్నుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని ఈ నెలాఖరు లోపు ఆస్తి పన్ను చెల్లించి రాయితీ పొందాలని కోరారు. పన్ను చెల్లింపుదారులకు వీలుగా పన్ను సేకరణ క్యాష్ కౌంటర్లు ఉదయం 7 గంటల నుండి అర్ధ రాత్రి 11 గంటల వరకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## ఆక్రమణలో ఉన్న 61సెంట్ల భూమి ప్రభుత్వానికి స్వాధీనం



**తెనాలి( జర్నలిస్ట్ ఫైల్):** భూముల రీసర్వేలో భాగంగా ఆక్రమణ లో ఉన్న 61సెంట్ల భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నట్లు మండల తహశీల్దార్ కెవి. గోపాలకృష్ణ పేర్కొన్నారు. అన్యాక్రాంతం నుండి స్వాధీనం చేసుకునే విషయంలో సహకరించిన రైతుకు తహశీల్దార్ కెవి. గోపాలకృష్ణ అభినందనలు తెలిపారు. మండలంలోని చినరావూరు శివారు లోని, టిడ్కో నివాసాల సమీపంలో, సర్వే నెంబర్ 38లో, గల 61సెంట్ల భూమి,పెదరావూరుకు చెందిన పర్చూరి రత్తయ్య అనే రైతునుండి, బుధవారం మండలతహశీల్దార్ గోపాలకృష్ణతమ సిబ్బందితొ వెళ్ళి స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా తహశీల్దార్ కెవి. గోపాలకృష్ణ మాట్లాడుతు, 2012లో, ప్రభుత్వం భూసేకరణ ద్వారా 12ఎకరాల, 61సెంట్లు భుమి, 10లక్షలకు కొనుగోలు చేసిందన్నారు. అందులోని 61సెంట్ల భూమి కాలగమనంలో అన్యాక్రాంతమైనట్లు గుర్తించామని, రైతు రత్తయ్య, ఆధీనంలో ఉన్న ప్రభుత్వానికి అప్పగించేందుకు అంగీక రించినట్లు తహశీల్దార్ గోపాలకృష్ణ తెలిపారు. ప్రస్తుతం ఆభూమికి మార్కెట్ విలువ ఐదున్నర కోట్లు ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆస్తి,మండలంలో ఎక్కడా అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకినున్నట్లు తహశీల్దార్ గోపాలకృష్ణ తెలిపారు. రైతు రత్తయ్య మాట్లాడుతు తన పోలం ప్రక్కనే గత కొన్నేళ్ళుగా బీడుగా ఉన్న భుమిలో, రెండు పంటలు మాత్రమే పండించామని, ఆభూమి తనది కాదన్నారు. అందుకే అప్పగించినట్లు తెలిపారు. ఆక్రమణ భూమి స్వాధీనం చేసుకునే ఈకార్యాచరణలొ, తహశీల్దార్ గోపాలకృష్ణ వెంట, రెవిన్యు సర్వే సిబ్బంది ఉన్నారు.

## 70లక్షలతో పట్టణంలోని ప్రధాన డ్రైనేజీ ప్రక్షాళనకు చర్యలు



○ మున్సిపల్ కమీషనర్ జె. రామ అప్పలనాయుడు

**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** పట్టణ పరిధిలోని ప్రధాన సైడ్ కాలువలల్లొ స్కిల్ట్ తొలగించే పనులకు ప్రాధాన్యత కల్పించామని, 19 వర్కులుగా విభజించి, 70 లక్షల రూపాయలతో పురపాలక సంఘ పరిధిలోని ప్రధాన, మురుగు కాలువలన్నీ కూడా,మురుగునీటి పారుదల సక్రమంగా ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ జె రామ అప్పలనాయుడు పేర్కొన్నారు. బుధవారం జంపని కాలువలొ స్కిల్ట్ తొలగించే పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ క్షేత్రస్థాయిలో స్కిల్ట్ తొలగించే పనులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన సైడ్ కాలవల్లో పూడికతీత పనులకు 70 లక్షల రూపాయలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 19 పనులకు గాను, మంగళవారం ఎడ్ల లింగయ్య కాలనీ నుండి, అమరావతి ప్లాట్స్ లో, గృహసముదాయాలమురుగు నీరు అంతా ప్రవహించే ప్రధాన సైడ్ కాలువ పూడికతీత పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. జంపని కాలువ పూడికతీత పనులు వరుసగా మూడు రోజులు నిర్వహించనున్నట్లు తెలిపారు. మురుగునీటి శుద్ధి చేసే, ప్లాంటుకు సక్రమంగా మురుగునీరు చేరే విధంగా, జంపని కాలువను ఆధునికరించి, అన్యాక్రాంతం కాకుండా, సైడ్ వాల్స్ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కమిషనర్ వెంట ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారు.

# తెలంగాణా ప్రభుత్వం అకాడమీనిధులు వెంటనే విడుదల చేయాలి

○ తెలుగు సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్. డి. విల్సన్ విజ్ఞాపన



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** ఉమ్మడి రాష్ట్రము నుండి విడిపోయాక తెలుగు అకాడమీ ఆంధ్రప్రదేశ్ కి రావాల్సిన నిధులు కోర్టు ఆదేశాలు వున్నా ఇవ్వలేదని తెలుగు మరియు సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్. డి. విల్సన్ ఏశరత్ చంద్ర అన్నారు. తెలంగాణా అకాడమీ నుండి ఉమ్మడి ఎఫ్. డి ల తాలూకు వడ్డీ, స్థిర.. చర ఆస్తుల పంపిణీ జరగలేదని.. వాహనాల పంపిణీ కూడా జరగలేదు.. ఉమ్మడి గా వేసుకున్న పుస్తకాలు, పర్నీ చర్ పంపిణీ కూడా జరగలేదు అని విల్సన్ అన్నారు. ఈ విషయం లో పలుసార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోతుంది అని తద్వారా ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ తీవ్రమైన ఆర్థిక సంక్షోభం కు లోను అవుతుంది అన్నారు. అదే సమయంలో అకాడమీ నుండి వేసే ఇంటర్ ఫ్రీ బుక్ బకాయి లు ప్రస్తుత సంవత్సరం కు కలుపు కొని 50 కోట్ల పై చిలుకు రావాలి అన్నారు. ఈ విషయమై సమగ్ర ఎస్. పి డి ని కలిసి కూడా మాట్లాడమని.. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులు కేశవ్ లకు కూడా లేఖ రాసాము అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వెంటనే స్పందించి నిధులు విడుదల కు ఆదేశాలు ఇవ్వాలని విల్సన్ విజ్ఞప్తి చేశారు. బకాయిలు పేరుకు పోతే అకాడమీ అస్థిత్వమే దెబ్బతింటుంది అన్నారు

**వర్చువల్ అకాడమీ :** తమిళనాడు తరహాలో ఆంధ్రప్రదేశ్ కు వర్చువల్ అకాడమీ ఏర్పాటుకు కృషి చేస్తున్నాం అని ఈ మేరకు విద్యా శాఖ మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ తయారు చేస్తున్నాం అన్నారు. తమిళనాడు ప్రభుత్వం వర్చువల్ అకాడమీ ద్వారా 45 దేశాల్లోని తమిళులకు భాష నేర్పిస్తున్నారు అన్నారు. తెలుగు భాష పరిరక్షణ కు కట్టుబడి ప్రపంచంలోని తెలుగు వారికి ఆంధ్రప్రదేశ్ లో స్థిర పడ్డ తెలుగు భాషే తరులు కూడా మాతృ భాష పై మరింత పునాది వేస్తాం అన్నారు. మైగ్రేటడ్ లేబర్స్ కి.. ఇతర రాష్ట్రాల్లో విద్య అభ్యసించిన వారికి కూడా భాష నేర్పిస్తాం అన్నారు.

**కేబినెట్ క్యాడర్ అనివార్యం:** తెలుగు భాషను ధ్వంసం చేసిన గత ప్రభుత్వం లో కూడా తెలుగు మరియు సంస్కృత అకాడమీ చైర్మన్ కి కేబినెట్ క్యాడర్ ఇచ్చినప్పుడు ప్రస్తుత ప్రభుత్వం కూడా కేబినెట్ క్యాడర్ ఇస్తే తెలుగు మరియు సంస్కృత భాష కు సముచిత ప్రాధాన్యత ఇచ్చినట్టు అవుతుంది అన్నారు. క్యాబినెట్ హోదా ఇవ్వమని ఇప్పటికే సీయం గారికి లేఖ రాశాను అన్నారు. లోకేష్ గారికి దృష్టి కి కూడా తీసుకొని వెళ్ళాను అన్నారు. ఉర్దూ అకాడమీ కి ఏ గ్రేడ్ ఇచ్చిన ప్రభుత్వం.. రెండు భాషల గౌరవం పెరిగేలా నిర్ణయం తీసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు.

**ప్రయివేటు సంస్థలకు విన్నపం:** నారాయణ, చైతన్య.. బాష్యం వంటి ప్రయివేటు విద్యా సంస్థలు అకాడమీ పుస్తకాలు తమ విద్యార్థులకు పంపిణీ చెయ్యడం లేదన్న విమర్శలు తమ దృష్టి కి వచ్చాయని ఈ ఏడాదైనా అకాడమీ పుస్తకాలు కొనుగోలు చేసేలా తమ విద్యార్థులకు ఆదేశాలు ఇవ్వాలని విల్సన్ కోరారు. తెలంగాణా ప్రభుత్వం గతం లో తెలుగు అకాడమీ పుస్తకాలే కొనుగోలు చేసేలా ఇచ్చిన ఆదేశాలు ఆంధ్రప్రదేశ్ లో కూడా అమలు చేయమని మంత్రి కి విజ్ఞాపన పత్రం ఇచ్చాం అని విల్సన్ తెలియ చేశారు.

**అకాడమీ భవన నిర్మాణం:** తెలుగు అకాడమి భవన నిర్మాణం కు రెండు ఎకరాల భూమి కోరుకొని వున్నాం అని భూమి స్వాధీనం చేస్తే భవన నిర్మాణం కి అకాడమీ నిధులతో చేపడతాము అన్నారు. ఈ మేరకు 15 కోట్లు భవన నిర్మాణం కు నిధులు కేటాయించి వున్నాం అన్నారు.

**పోస్టుల భర్తీ సత్వరం :** అకాడమీ లో 13 పోస్టులు సత్వరం భర్తీ చెయ్యాలని ప్రభుత్వం ని కోరి వున్నాం అన్నారు. ఆంధ్రప్రదేశ్ సర్వీస్ కమీషన్ ద్వారా భర్తీ చెయ్యడం ఆలస్యం అయ్యే పక్షం లో యూనివర్సిటీ ద్వారా భర్తీ చేసుకోడానికి అనుమతి కోరుతున్నట్టు విల్సన్ తెలియ చేశారు.

# గుంటూరులో నిర్మాణంలో ఉన్న కాల్వలను వెంటనే పూర్తి చేయాలి



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** గుంటూరు నగరంలో నూతన డ్రైన్ నిర్మాణ పనులు 10 రోజుల్లో, నిర్మాణదశలో ఉన్న డ్రైన్లు 15 రోజుల్లో పూర్తి చేయాలని, అందుకు ఇంజినీరింగ్ అధికారులదే భాధ్యత అని జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి సిఎం. సాయికాంత్ వర్మ తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ తో కలిసి విభాగాధిపతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా తొలుత కమిషనర్ నగరపాలక సంస్థ చేపడుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్ పనులు, జనాభా, త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం, రెవెన్యూ, రోడ్ల విస్తరణ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టర్, ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రతి 15 రోజులకు జిఎంసి సమీక్షా సమావేశం నిర్వహిస్తామని, ప్రతి సమావేశానికి యాక్షన్ టేకెన్ రిపోర్ట్స్ తో అధికారులు హాజరు కావాలన్నారు. నగరంలో త్రాగునీటి కొరత లేకుండా అవసరమైన ప్రాంతాలకు ట్యాంకర్లు అందుబాటులో ఉంచాలన్నారు. నగరంలో ఎక్కడా డ్రైన్ క్రాస్ త్రాగునీటి పైప్ లైన్లు ఉండడానికి వీలు లేదని, ఏఈల వారీగా అలా క్రాసింగ్ లేవని సంతకంతో కూడిన సర్టిఫికేట్ ఇవ్వాలన్నారు. డిప్యూటీ కమిషనర్లకు కూడా పర్యవేక్షణ విధులు కేటాయించాలన్నారు. ఎక్కడైనా త్రాగునీటి పైప్ లైన్ లీకులు గుర్తిస్తే టాప్ ప్రయారిటీగా మరమత్తు చేయాలని, గతంలో జరిగిన విధంగా నగరంలో ఎక్కడా కలుషిత నీటి సరఫరా జరిగి ప్రమాదాలు జరగడానికి అవకాశం ఇవ్వకూడదన్నారు. త్రాగునీటి సరఫరా సమయాలు ఒకే రీతిలో ఉండాలని, సరఫరా సమయంపై ప్రజలకు అవగాహన కల్గించాలన్నారు. సరఫరాలో లోపాలు తలెత్తకుండా అదనపు మోటార్లు, జనరేటర్లని సిద్దంగా ఉంచాలన్నారు. 15వ ఫైనాన్స్ కమిషన్ పనుల్లో ప్రారంభం కాని వాటిని 15 రోజుల్లో ప్రారంభించాలన్నారు. నగరంలో మోడల్ గా 24/7 త్రాగునీటి సరఫరా పైలట్ ప్రాజెక్ట్ గా చేయాలన్నారు. ప్రతి పైప్ లైన్ ని ఎమినిటి కార్యదర్శులు తరువుగా ఆడిట్ చేసుకోవాలని, సచివాలయం పరిధిలో జరిగే సరఫరా లేదా సమస్యలకు సెక్రెటరీనే భాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ప్రజలు అందించే ఫిర్యాదుల పరిష్కారానికి చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో ఇక నుండి మొదలు పెట్టె డ్రైన్ వర్క్ లు 10 రోజుల్లో పూర్తి కావాల్సిందేనని, ప్రస్తుతం ఉన్న పెండింగ్ పనులు 15 రోజుల్లో పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు. డ్రైన్ వర్క్ ప్రారంభానికి ముందే ఆర్ఓడబ్ల్యు పట్టణ ప్రణాళిక విభాగం చేయాలని, యుటిలిటి విద్యుత్ పోల్స్ షిఫ్టింగ్ పూర్తి చేసిన పిదపనే డ్రైన్ పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. నగరంలో విస్తారమైన రోడ్లు ఉన్నాయని, వాటిలో గ్రీనరీ పెంపుకు శ్రద్ధ చూపాలన్నారు. ఫుట్ పాత్ లు, స్ట్రామ్ వాటర్ డ్రైన్, గ్రీనరీ బెల్ట్, సెంట్రల్ లైటింగ్ వంటి అంశాలతోనే రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. నగరంలో ప్రధాన రోడ్ల అభివృద్ధిపై వచ్చే సమావేశానికి డిపిఆర్ సిద్ధం చేయాలని ఎస్ఈని ఆదేశిచారు. జంక్షన్ల అభివృద్ధికి ట్రాఫిక్ రెగ్యులేషన్స్ తో కూడిన మంచి డిజైన్లతో తదుపరి సమావేశానికి రావాలన్నారు. పార్క్ లను మల్టి పర్పస్ యూజ్ రీతిలో ఆట స్తలాలుగా కూడా అభివృద్ధి చేయాలని, శ్మశానాలను దాతల సహకారంతో మోడల్ గా అభివృద్ధి చేయాలన్నారు. రోడ్లపై పాట్ హోల్స్ ఉండడానికి వీలు లేదని, వాటిని ఇష్టానుసారం కాకుండా రోడ్ లెవల్ కి ఉండేలా చేయాలని సూచించారు. ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో నూతన లేయర్ చేయాలన్నారు. ఫుట్ పాత్ లను కూడా క్రమ పద్దతిలో చేయాలని, ఎగుడుదిగుడుగా చేయవద్దన్నారు. ప్రజారోగ్య విభాగంకి సంబంధించి మాట్లాడుతూ పారిశుధ్యం మెరుగవ్వాలని, ప్రధాన రోడ్ల శుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో గతేడాది కంటే ఒక్కస్థానం తగ్గడానికి వీలు లేదన్నారు. కమర్షియల్ సంస్థలు, రోడ్ల పక్కన వ్యాపారాలు చేసేవారు చెత్త రోడ్లు, డ్రైన్లలో వేస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. చెట్ల కొమ్మలు కూడా తొలగించాలన్నారు. ఏబీసిపై మాట్లాడుతూ జిజిహెచ్ లో వీధి కుక్కల కాటులపై వచ్చే వారి వివరాలు తీసుకొని, ఆయా ప్రాంతాల్లో ఏబీసికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఏబీసిని జిఎంసి సెంటర్లతో పాటుగా అర్హత కల్గిన ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యశాల్లో కూడా చేయిస్తే ఉత్తమ ఫలితం ఉంటుందని తెలిపారు. దోమల నియంత్రణపై మాట్లాడుతూ నీరు నిలిచే ప్రాంతాల్లో విస్తృతంగా గంబూషియా చేపలు వదలడం, డ్రైన్లలో లార్వా నాశక మందులు పిచికారీ, ఆయిల్ బాల్స్ వేయాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. రోడ్లు, డ్రైన్ల నిర్మాణ సమయంలో రైట్ ఆఫ్ వే (ఆర్ఓడబ్ల్యు) క్లియరెన్స్ భాధ్యత పట్టణ ప్రణాళిక విభాగానిదేనన్నారు. నగరంలో హోర్డింగ్స్ అడ్డదిడ్డంగా ఉన్నాయని, వారికి తెలియచేసి, స్పందించకుంటే తొలగించాలన్నారు. డివైడర్లలో లాలి పప్స్, ఫ్లేక్సీలు వంటి వాటిని తొలగించాలని, ప్రధానంగా అన్ని జంక్షన్లలో 3 రోజుల్లో అనధికార హోర్డింగ్స్, బ్యానర్లు తొలగించాలని ఆదేశించారు. పోస్టర్స్ ప్రింట్ చేసేవారు, అంటించే వారిపై కఠినంగా వ్యవహరించాలని, అంటించిన వారికి అపరాధ రుసుం విధించి, వారితోనే శుభ్రం చేయించి, పెయింట్ కూడా చేయించాలని, అందుకు ప్రత్యేక బృందాలను నియమించాలన్నారు. నగరంలో 50 శాతం గ్రీన్ బెల్ట్ కవరేజ్ ఉండే లక్ష్యంతో వచ్చే ఏడాదికి 25 శాతం సాధించేలా తదుపరి సమావేశానికి సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్దం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్(ఇంచార్జి) జి. సాంబశివరావు, డిప్యూటీ కమిషనర్లు బి. శ్రీనివాసరావు, సిహెచ్. శ్రీనివాస్, సిపి రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఎస్ఈ వెంకటేశ్వరరావు, పిఓ సింహాచలం, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

